RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




22 అక్టోబర్ 2024 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:121

# తెలంగాణా ప్రభుత్వం పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తోంది : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తూ ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పోలీసులకు చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన ఘటనను ఉటంకిస్తూ, ప్రజల్లో విబేధాలు సృష్టించాలన్న సంఘ వ్యతిరేక శక్తుల చర్యలను నియంత్రించడంలో ప్రభుత్వం పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా గోషామహల్‌లో నిర్వహించిన ఫ్లాగ్ డే పరేడ్‌లో పాల్గొని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం అమర పోలీసు కుటుంబాలతో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఏ రాష్ట్రమైనా ప్రగతి పథంవైపు నడవాలంటే శాంతి భద్రతలు పరిరక్షణ అత్యంత కీలకమని చెప్పారు. శాంతి భద్రతలను కాపాడటంలో నిరంతరం శ్రమిస్తున్నందుకు తెలంగాణ పోలీసు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు తెలిపారు.

తప్పు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. అలాగే ఎవరో తప్పు చేశారని, వాళ్లను తామే శిక్షిస్తామని కొందరు శాంతి భద్రతలను చేతుల్లోకి తీసుకుంటున్నారు. అలాంటి సందర్భాల్లో తప్పు చేసిన వారికి, చట్టాలను చేతుల్లోకి తీసుకుంటున్న వారికి మధ్య తేడా లేకుండా పోతుంది. తప్పు చేసే వారెవరైనా పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. శాంతి భద్రతలు, మత సామరస్యం కాపాడబడినప్పుడే మన పండుగలను గొప్పగా నిర్వహించుకోగలం.

కొన్ని సందర్భాల్లో ఎలాంటి వసతి సౌకర్యాలు లేనప్పటికీ పోలీసులు హైదరాబాద్ నగరంలో మతసామరస్యాన్ని కాపాడటంలో ఎంతో శ్రమిస్తున్నారు.

బాధితుల విషయంలో మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలే తప్ప క్రిమినల్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలి.

పోలీసు కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారి వరకు విధి నిర్వహణలో ప్రమాదాలకు లోనైనప్పుడు, అమరులైనా లేదా అంగవైకల్యం చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం పెంచుతున్నాం.

పోలీసు శాఖ, సిబ్బంది పట్ల ప్రత్యేకమైన అభిమానం ఉంది. పోలీసులు ఆత్మగౌరవంతో బ్రతకాలి. మరొకరు చులకనగా మాట్లాడే అవకాశం ఇవ్వొద్దు. సమాజంలో అందరికీ రక్షణ కల్పించే పోలీసుల గురించి గొప్పగా మాట్లాడుకోవాలి. కొత్త కొత్త రూపాల్లో జరుగుతున్న నేరాలను అరికట్టడంలో గతంలో ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ తరహాలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసుకోవాలి. హోం గార్డు నుంచి డీజీపీ వరకు పోలీసు కుటుంబాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతోనే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, సైనిక్ స్కూల్ తరహాలో యంగ్ ఇండియా పోలీస్ స్కూలును ప్రారంభిస్తున్నాం.

ఎలాంటి లోటురాకుండా పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తుకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుంది.



# సియోల్ లో తెలంగాణ మంత్రుల పర్యటన



సియోల్ దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటించింది. బృందం లో మంత్రులు పొంగులేటి , పొన్నం ప్రభాకర్ , ఎంపీ చామల కిరణ్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , నగర మేయర్ , ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసి , మూసి రివర్ ఫ్రంట్ అధికారులు వున్నారు. నగరం లో మాపో లో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే వనరుల పునర్వినియోగ కేంద్రాన్ని సందర్శించారు. సియోల్ నగరపాలక సంస్థ రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. దీనికోసం చిఇ ( వెస్ట్ టూ ఎనర్జీ ) టెక్నాలజీని వినియోగిస్తోంది. పర్యావరణం పై దుష్ప్రభావం పడకుండా నగర వ్యర్థాలను పునర్వినియోగం లోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం వినియోగించారు. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుండి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్ ను నిర్మించబోతున్నారు. ఇటువంటివి నగరం లో నాలుగు ప్లాంట్లను నిర్మిస్తున్నారు. విధానాలను అధ్యయనం చేసి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసే అవకాశం తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తుంది.

# తెలంగాణలో పోలీసు, ఫైర్, ఎస్పీఎఫ్, జైళ్ల శాఖల ఉద్యోగుల పిల్లల భవిష్యత్తు కోసం ఒక నూతన అధ్యాయానికి అడుగు పడింది.





తెలంగాణలో పోలీసు, ఫైర్, ఎస్పీఎఫ్, జైళ్ల శాఖల ఉద్యోగుల పిల్లల భవిష్యత్తు కోసం ఒక నూతన అధ్యాయానికి అడుగు పడింది. హైదరాబాద్ మంచిరేవులలోని గ్రేహౌండ్స్ క్యాంపస్ సమీపంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.

పోలీస్ డ్యూటీ మీట్ సందర్భంలో చెప్పినట్టుగానే పోలీసు యూనిఫామ్ కుటుంబాల పిల్లల కోసం ( ఎ ✓ త ే య స ✓ ం ∩ ¬ చ%శీబఅస్త్ర×అఎఋఖూశీశ్రీఅఏమాఏష్ట్రశీశ్రీ% ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వెంటనే ముఖ్యమంత్రి గారు భూమి పూజ నిర్వహించారు. స్కూల్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి గారు అధికారులకు పలు సూచనలు చేశారు.

సైనిక్ స్కూల్ తరహాలో దేశంలోనే మొట్టమొదటిదిగా పోలీసు కుటుంబాల పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రత్యేకంగా స్కూల్ నిర్మించనుండగా, ఇందులో స్థానికులకు 10 శాతం మేరకు అడ్మిషన్లు కల్పించాలన్న స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి గారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి గారు 15 శాతం అడ్మిషన్లు స్థానికులకు ఇవ్వాలని నిర్ణయించినట్టు మంత్రి శ్రీధర్ బాబు గారు వేదిక నుంచి ప్రకటించారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లో హోంగార్డు నుంచి డీజీపీ వరకు వారి కుటుంబాల పిల్లలందరికీ సమాన అవకాశాలు

మంచిరేవుల గ్రేహౌండ్స్ క్యాంపస్ సమీపంలోని 50 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ స్కూల్ నిర్మాణం చేపడతారు.

పోలీస్ స్కూల్ లో చదువుకున్నామని గొప్పగా చెప్పుకునేలా విద్యతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ కావలసిన అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయి.

మొదటగా 5 నుంచి 8 వ తరగతి వరకు వచ్చే విద్యా సంవత్సరం ఈ స్కూల్ ప్రారంభమవుతుంది.

ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, హోం సెక్రెటరీ రవి గుప్తా గారు, డీజీపీ జితేందర్ గారు, ఇంటలిజెన్స్ చీఫ్ బి. శివధర్ రెడ్డి గారు, సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గారు అదనపు డీజీపీ (ఆపరేషన్స్) స్టీఫెన్ రవీంద్ర గారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ డిగ్రీపై వ్యాఖ్యలు... కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురు

**మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ వ్యాఖ్యల మీద గుజరాత్ వర్సిటీ పరువునష్టం దావా**
**కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసిన ట్రయల్ కోర్టు**
**సమన్లు కొట్టివేయాలంటూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్**
**ట్రయల్ కోర్టు ఆదేశాల కొట్టివేతకు సుప్రీంకోర్టు నిరాకరణ**




ప్రధాని నరేంద్రమోదీ డిగ్రీ విద్యార్హతపై వ్యాఖ్యల కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కొన్నాళ్ల క్రితం ప్రధాని మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను గుజరాత్ యూనివర్సిటీ ఖండించింది. అంతేకాదు, ఢిల్లీ మాజీ సీఎంపై పరువునష్టం కేసు దాఖలు చేసింది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేసింది.

ట్రయల్ కోర్టు ఇచ్చిన సమన్లను కొట్టివేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. విచారణ అనంతరం, ట్రయల్ కోర్టు ఆదేశాలను కొట్టివేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.

## బీఆర్ఎస్‌లో మాయమవుతున్న కేసీఆర్ గుర్తింపు

హైదరాబాద్‌మూసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు కేటీఆర్ ఈ సందర్భంగా కేటీఆర్ ఫోటోను బీఆర్ఎస్ లోగోలో పెట్టారు. ఉండాల్సిన కేసీఆర్ ఫోటోను తీసేసేశారు. ఈ కంపేరిజన్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. పార్టీని పూర్తిగా కేటీఆర్ టేకోవర్ చేసుకున్నారన్న సంకేతాలను పంపుతున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ లోగో లో కేసీఆర్ కనిపించేవారు. ఆయన స్థానంలో కేటీఆర్ ఫోటో కనిపిస్తోంది.గతంలో అసెంబ్లీకి టైగర్ వస్తుందని కేసీఆర్ గురించి చెప్పేవారు. ఇప్పుడు అసలు కేసీఆర్ ప్రస్తావన కేటీఆర్ చేయడం లేదు. మూసీ వ్యవహారంలో గ్రేటర్ ఎమ్మెల్యేలతో కేటీఆర్ సమావేశమయ్యారు. చర్చల్లో కేసీఆర్ వస్తే బాగుంటుందని కొంత మంది ఎమ్మెల్యేలు ప్రస్తావించే ప్రయత్నం చేసినా కేటీఆర్ అసలు ఆ టాపిక్ రానివ్వలేదని చెబు?న్నారు. కేసీఆర్ రాజకీయాలకు పూర్తిగా విరామం ప్రకటించారని బీఆర్ఎస్ వర్గాలు అనుమానిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తూంటే అలాగే కనిపిస్తున్నాయి.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి బయటకు వచ్చారు. ఆ తర్వాత అసలు బయటకు రావడంలేదు. పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశాలు కూడా పెట్టడం లేదు. జైలు నుంచి వచ్చిన తర్వాత కవిత కూడా సైలెంట్ అయిపోయారు. బతుకమ్మ కూ బయటకు రాలేదు. అంటే పూర్తిగా కేటీఆర్ కే పార్టీ అప్పగించేశారని అందుకే ఇక కేసీఆర్ నూ పక్కన పెట్టేస్తున్నరన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## గ్రూప్ 1 అభ్యర్థులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

హైదరాబాద్ హైదరాబాద్ రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్లో ఆయన పోస్ట్ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు నా శుభాకాంక్షలు. ఎటువంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయండి. ఈ పరీక్షల్లో మీరు విజయం సాధించి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని సీఎం పేర్కొన్నారు.

ప్రజాబలం

22 అక్టోబర్ 2024 మంగళవారం

# ఉత్కంఠం రేపుతున్న అధ్యక్ష ఎన్నికలు!

అమెరికా అధ్యక్ష పదవికి వచ్చే నెల 5వ తేదీన ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రతీ లీప్ సంవత్సరానికి ఒకసారి అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఒక ప్రత్యేకమైన రాజకీయ వాతావరణంలో జరుగుతున్నాయి. గెలుపొందిన అభ్యర్థి 2025 జనవరి 20వ తేదీన అగ్రరాజ్యాధిపత్యం చేపట్టి శ్వేతసౌధంలోకి అడుగుపెడతారు. ఈ ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ల మధ్య హెూరాహెూరీగా పోటీ జరగబోతున్నది. 34 కోట్ల జనాభా కలిగి, 50 రాష్ట్రాల సమాహారంగా భాసిల్లే అమెరికా ప్రపంచంలో అత్యధిక జనాభా గల మూడవ దేశం. ఆర్థిక, ఆయుధ సంపత్తిలో అగ్రదేశాల్లో అగ్రస్థానం కలిగి, ప్రపంచాన్ని శాసిస్తున్న అమెరికాను పాలించడం కత్తిమీద సాము లాంటి వ్యవహారం. అందరూ అనుకున్నట్టుగా అమెరికా శ్వేతసౌధం పూలపాన్పు కాదు. అమెరికా అధ్యక్షుడంటే ప్రపంచ ప్రజల దృష్టిలో అధినాయకుడే కావచ్చు. బాధ్యతల విషయంలో కూడా అమెరికా అధ్యక్షుని భుజస్కంధాలపై మోయలేని భారం ఉంటుదన్న విషయం మరువరాదు. పెద్దన్నగా మనుగడ సాగించాలంటే ప్రపంచంలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలిస్తూ, వేగంగా స్పందించడం, తదనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అప్రమత్తం కావడం, మాటల్లో కాకుండా చేతల్లో శౌర్యం ప్రదర్శించడం వంటి లక్షణాలు నిండుగా ఉండాలి. ప్రపంచ దేశాలన్నీ కేవలం తమ ప్రయోజనాల కోసమే పాటుపడుతూ, తమ దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకుంటూ ఇతర దేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను కలిగి ఉండడం వర్తమాన ప్రపంచంలో జరుగుతున్న తతంగం. గతంలో మాదిరిగా ఏదో ఒక దేశంతో అంటకాగే పరిస్థితులు ప్రస్తుతం లేవు. కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ప్రపంచ రాజకీయాలు మారిపోయిన నేపథ్యంలో పలు దేశాలు ఏ దేశానికీ పూర్తి స్థాయిలో మిత్రదేశాలుగా ఉండలేక, తటస్థ వైఖరి అనుసరిస్తున్నాయి. అయితే అగ్రరాజ్యాల ధోరణి ఇందుకు భిన్నం. అందునా అమెరికా వంటి అగ్రరాజ్యం ప్రపంచానికి తన ప్రత్యేకత ప్రదర్శించాలి. అగ్రదేశమన్న అహాన్ని, ఆధిపత్యాన్ని విడిచిపెట్టకుండా ప్రపంచాన్ని శాసించగలిగే స్థాయిలో ఉండాలనే తాపత్రయమే అమెరికా పాలకుల నరనరాన జీర్ణించుకుపోయింది. ఆధిపత్య భావజాలమే అమెరికా అస్తిత్వానికి ఇంధనంగా మారింది. ఇందుకోసమే ప్రపంచంలో ఏ చిన్న సంఘటన జరిగినా అమెరికా జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యానికి ఎదురుతిరిగిన దేశాల ఆర్థిక మూలాలను దెబ్బతీస్తూ ప్రపంచంలో తనకు తిరుగులేదని భావిస్తున్నది. ఈ నేపథ్యంలో జరగబోతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఎలక్ట్రోరల్ కాలేజ్ ద్వారా అమెరికా అధ్యక్షుని ఎంపిక జరుగుతుంది. ఎప్పుడూ ఒక వ్యక్తే దేశాన్ని పాలించకూడదన్న ప్రజాస్వామ్య స్ఫూర్తితో 70 సంవత్సరాల క్రితమే అమెరికా రాజ్యాంగ సవరణలో చేసిన మార్పుల వలన అమెరికా అధ్యక్ష పదవిని కేవలం రెండు పర్యాయాలకు మాత్రమే కుదించారు. 4 సంవత్సరాల కాలపరిమితితో కూడిన అమెరికా అధ్యక్ష పదవికి జరిగే ఎన్నిక ప్రతి లీప్ సంవత్సరం నవంబర్‌లో జరుగుతాయి. ఆ మరుసటి సంవత్సరం జనవరిలో అధ్యక్షుని ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది. అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న కమలా హ్యారిస్, డోనాల్డ్ ట్రంప్‌ల గుణగుణాలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశముంది. రెండు పర్యాయాలు అమెరికా ఉపాధ్యక్షుడిగా పనిచేసి, ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిగా పాలన సాగిస్తున్న 82 సంవత్సరాల జో బైడెన్ రాజకీయాల్లో కురువృద్ధుడు. నవంబర్‌లో జరిగే ఎన్నికల కోసం డెమొక్రాటిక్ అభ్యర్థిగా రంగంలోకి దిగి, మరో పర్యాయం అమెరికా శ్వేతసౌధాన్ని శాసించాలనుకున్న జో బైడెన్ వయసు పైబడి, మాటతడపడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా అమెరికా అధ్యక్ష పదవి రేసు నుండి తప్పుకోవడంతో ప్రస్తుత అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ డెమొక్రాటిక్ అభ్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో నిలబడి మాజీ అధ్యక్షుడు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్‌తో పోటీ పడుతున్నారు. 34 కోట్ల జనాభాతో 50 రాష్ట్రాలతో ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన అమెరికాలో అధ్యక్ష పదవి అందుకోవడం ఆషామాషీ కాదు. 2016 ఎన్నికల్లో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై, 2020 ఎన్నికల్లో పరాజితుడైన డోనాల్డ్ ట్రంప్ 78 సంవత్సరాల వృద్ధాప్యంలో 59 సంవత్సరాల మహిళ కమలా హ్యారిస్‌తో పోటీ పడుతున్నారు. కమలా హ్యారిస్ భారతీయ మూలాలున్న సౌత్ ఏషియన్ మహిళ కావడం వలన అమెరికాలో స్థిరపడ్డ భారతీయుల ఓట్లు ఆమెకే దక్కే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. గత ఎన్నికల్లో అమెరికా మొదటి మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన కమలా హ్యారిస్ ఈసారి జరిగే ఎన్నికల్లో గెలిస్తే మొదటి అమెరికా మహిళా అధ్యక్షురాలిగా అరుదైన రికార్డును స్వంతం చేసుకునే అవకాశముంది. జాతి వివక్షకు వ్యతిరేకంగా పని చేయడం, మహిళల స్వేచ్ఛ కోసం, వారి హక్కుల కోసం పోరాటం చేయడం, గన్ కల్చర్‌కు వ్యతిరేకంగా పోరాడడం, ప్రజలకు స్వచ్ఛమైన నీరు, గాలి కోసం ఉద్యమించడం, మిలియన్ల సంఖ్యలో మహిళల జీవితాలను ప్రభావితం చేసి, వారికి ఉద్యోగావకాశాలు కల్పించడం వంటి అంశాలు కమలా హ్యారిస్ విజయానికి దోహదం చేయవచ్చు. జాత్యహంకార భావాలు అధికంగా ఉన్న దేశంలో, శ్వేత జాతీయులు ఆమెను సమర్థిస్తారా? ఇప్పటివరకు ఏ ఒక్క మహిళకు అమెరికా అధ్యక్ష పదవి దక్కలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక నల్లజాతి స్త్రీని అమెరికా ప్రజలు గౌరవించి, అధ్యక్ష పీఠం అప్పగిస్తారా? అనే సంశయం కూడా పలువురిలో వ్యక్తమవుతున్నది. అయితే ఆమెకు ప్రత్యర్థి జగమెరిగిన జగమొండి డోనాల్డ్ ట్రంప్ కావడం కమలా హ్యారిస్ కు కలిసి వచ్చే అంశం కావచ్చు. వలసవాదులకు, నల్లజాతి వ్యతిరేకిగా ముద్రపడ్డ ట్రంప్ గత పాలనా కాలంలో ప్రదర్శించిన వైఖరిని ప్రజలు మరచిపోలేదు. మెక్సికో గోడ విషయంలోను, విదేశీయులకు వీసాల మంజూరు విషయంలోను ట్రంప్ చర్యలు అతని విజయావకాశాలను తగ్గించే అవకాశముంది. 'లాండ్ ఆఫ్ ఇమ్మిగ్రెంట్స్' గా పేరొందిన అమెరికాలో ట్రంప్ గత పాలనలో వలసవాదుల పట్ల, విదేశీయులకు వీసాల మంజూరులో వ్యవహరించిన తీరుపట్ల అనేక మంది ప్రతిభావంతులు అమెరికా చదువులకు, ఉద్యోగాలకు దూరమైనారు. ట్రంప్ ఒక వివాదాస్పద వ్యక్తి. ట్రంప్ వాచాలత్వం, తెంపరితనం, నియంతృత్వం, జాతి వివక్ష అతని గెలుపు అవకాశాలకు గండికొట్టవచ్చు. గత ఎన్నికల్లో ఓటమిపాలైనా హుందాగా తప్పుకోవడం మాని, హింసాత్మక చర్యలకు పాల్పడిన విషయం ప్రజల స్మృతి పథం నుండి చెరగలేదు. అప్పట్లో జో బైడెన్ గెలుపును అధికారికంగా ధ్రువీకరించడానికి సమావేశమైన కాంగ్రెస్ ఉభయ సభలు భయంతో దద్దరిల్లిపోయాయి. ట్రంప్ వర్గీయులు అమెరికా క్యాపిటల్ భవనంపై హింసాత్మక దాడులకు పాల్పడడం వలన పలువురు మరణించిన సంఘటన అమెరికా ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది.

ట్రంప్ దుందుడుకుతనం ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచానికి మంచిదికాదు. ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయాలని సూచించడం ట్రంప్ ఉన్మాదానికి పరాకాష్ఠ. తాను గెలిస్తే ఉక్రెయిన్‌కు ఆయుధ, ఆర్థిక సహాయాన్ని నిలిపివేస్తానని ప్రకటించడం సముచితమే. ఇదే సందర్భంలో రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధానికి స్వస్తి చెప్పడానికి ప్రయత్నించాలి. ఉత్తర కొరియా, ఇరాన్, చైనా విషయంలో ట్రంప్ వైఖరి కఠినం గా నే ఉండవచ్చు. చైనా పొడగిట్టని ట్రంప్ వలన భారత్ కు మేలు చేకూరవచ్చు. చైనాకు వత్తాసు పలుకుతున్న పాక్ కు కూడా ట్రంప్ వలన ఇబ్బందులు తప్పకపోవచ్చు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్‌కున్న రహస్య స్నేహం వలన ప్రపంచానికి మేలు జరగవచ్చు. అయితే ట్రంప్‌లో నెగిటివ్ షేడ్స్ ఆయన్ని మరోమారు అధికారంలోకి తీసుకురావడానికి అడ్డుగోడలు కావచ్చు. ట్రంప్ గత పాలనలో అమెరికా ప్రజల్లో శ్వేతజాతీయులు, నల్లజాతీయులనే భేదభావం పెరిగింది.

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు






ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.. సోమవారం సాయంత్రం హైదరాబాదులోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోవు జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు, పట్టభద్రులు నవంబర్ 6వ తేదీ లోపు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకునే విధంగా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఓటరు నమోదు కొరకై తీసుకుంటున్న చర్యలను జిల్లాల వారిగా సమీక్షించారు. స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు సంఖ్య పెంచేందుకు అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి ఒక అధికారి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అర్హులైన వారు తమ పేరును నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. రోజువారీగా ఓటరు జాబితాలో నమోదు చేసుకుంటున్న వారి వివరాలు,ఏవైనా కారణాల చేత ఓటరు జాబితాలో పేరును తిరస్కరించినట్లయితే వాటి వివరాలను తమకు అందజేయాల్సిందిగా ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులకు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగ్ రావ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ గురించి అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులు

### ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్కడు పోలీస్ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి:నిర్మల్ జిల్లాలిఎస్పి డా.జి.జానకి షర్మిల





ప్రజాబలం ప్రతివీధి నిర్మల్ జిల్లా.. సోమవారము నిర్మల్ జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాలు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథి గా హాజరై అమరవీరుల స్మారకార్థం కాగడాను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో,రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీస్లు అమరులయ్యారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినోత్సవం. వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం, అయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది,ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం,ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే,ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు, దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి,భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు, శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం, అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.

ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తాం అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ మరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను/ రోల్ ఆఫ్ హానర్ ను అదనపు ఎస్పీ సూర్యనారాయణ చదివారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సూర్యనారాయణ, భైంసా ఎఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్, నిర్మల్ డిఎస్పి గంగారెడ్డి, ఇన్స్పెక్టర్లు,ఆర్ఐలు, ఎస్ఐ లు,ఆర్.ఎస్ఐ లు,డీపీఓ స్టాఫ్, అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 29 రద్దుచేసి గ్రూప్-1. పరీక్షలు రీ షెడ్యూల్ చేయాలి అడ్వకేట్ జగన్ మోహన్ బీఎస్పీ నిర్మల్ జిల్లా ఇంచార్జ్



ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..నిర్మల్ జిల్లా కేంద్రంలో మీడియాతో జగన్ మోహన్ మాట్లాడుతూ.జీవో నెంబర్ 29 ప్రకారం ఓపెన్ కేటగిరిలో రిజర్వేషన్ అభ్యర్థికి ఉన్నత మార్కులు వచ్చినప్పటికిని జనరల్ లో తీసుకోవడం లేదు దీనివల్ల మరో రిజర్వుడు అభ్యర్థికి ఛాన్స్ ఉండదు, తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఓపెన్ కేటగిరీలో పరీక్షలు నిర్వహించి రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్తుంది,కానీ అభ్యర్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు,కావున ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 29 రద్దు చేయాలని జగన్ మోహన్ డిమాండ్ చేశారు.

ఈ జీవో వల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుంది కావున అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 55 తెచ్చినప్పటికీ బీసీ,ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని జీవోను ఎత్తేశారు,కానీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు 29 జీవో తీసుకువచ్చి బీసీ,ఎస్సీ,ఎస్టీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ,ఎస్సీ, ఎస్టీ జనరల్ కోటాలో ఎంపిక చేయకుండా రిజర్వేషన్స్ వరకు పరిమితం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు,మిగతా 50 శాతం అగ్రకులాలకు కేటాయించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు,

ఈ విధంగా రిజర్వేషన్లకే పరిమితం చేయడం ప్రభుత్వానికి తగదని ఇది రాజ్యాంగానికి హక్కులకు విరుద్ధమని జగన్ మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు.బహుజన విద్యార్థుల భవిష్యత్తు కొరకు బిఎస్పీ నిరంతరం పోరాడుతుందని అన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలి తెలంగాణరాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 20:స్వీప్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలని తెలంగాణరాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన స్వీప్ కార్యక్రమం పై తెలంగాణరాష్ట్ర ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లను నమోద చేసుకునేలా అవగాహన కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో చైతన్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో అర్బన్ ఓటరు శాతాన్ని పెంచాలని సూచించారు. కూడళ్లు, బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు, వద్ద పోస్టర్లు, ప్యాంప్లెట్లు, డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. అన్ని విద్యాసంస్థలలో, కాలేజీలలో ఓటరు నమోదు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నమోదు కార్యక్రమాలలో గిరిజన ప్రాంతాలలో, ట్రైబల్ గ్రూపులలో, ట్రాన్స్ జెండర్లు, వృద్దుల పై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చెల్ మాల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, ఆర్డిఒలు, మున్సిపల్ కమీషనర్లు, డిఆర్డిఓ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు

ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీకి వ్యతిరేకంగా, పాలక వర్గాల దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ, గిరిజన హక్కుల కోసం 'జల్-జంగిల్-జమీన్' నినాదంతో మడమ తిప్పని పోరాటాలు చేసి, ప్రాణాలర్పించిన పోరాట యోధుడు కొమురం భీం. గిరిజన గోండు తెగకు చెందిన కొమురం చిన్నూమ్, సోంబాయి దంపతులకు 1901 అక్టోబర్ 22న అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించి, ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు, జోడేఘాట్ గుట్టలు కేంద్రంగా నిజాం నవాబు పై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించి, కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో, అర్ధరాత్రి కొమరం స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 27 న, అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున వీరమరణం పొందాడు భీం.

కొమురం భీం స్పూర్తితో...దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్‌లు,తిరుగుబాటు చేశారు. జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడు తుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టూ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు, తరతరాలుగా భావి తరాలకు అందిస్తున్నారు. యేదాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది.ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారి పోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచు కోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. తెలంగాణలో కేసిఆర్ ప్రభుత్వం వీరి స్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేసి ప్రత్యేక నిధులు కేటాయించింది కూడా. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. అలా గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యం. అత్యవసరం.

# నత్తి జబ్బు కాదు, ఇబ్బందిమాత్రమే

నత్తి అనగా అసంకల్పిత పునరుక్తుల ద్వారా ప్రసంగ ప్రవాహమునకు విఘాతం కలిగించే ప్రసంగ లోపం. దీనిలో శబ్దాలు, పదాంశాలు, పదాలు లేదా పదబంధాల యొక్క పొడిగింపు అలాగే అసంకల్పిత నిశ్శబ్ద అంతరాయాలు లేదా నిరోధాలు ఉంటాయి, అందువలన నత్తి ఉన్న వ్యక్తి ధ్వనులను స్పష్టంగా పలకడం సాధ్యం కాదు. ఎవరైనా మాట్లాడే టప్పుడు మాటలు తడబడటం లేదా ముద్ద ముద్దగా మాట్లాడటం, కొన్ని అక్షరాలు సరిగా పలక లేకపోవడం జరుగు తుంటుంది. ఈ విధంగా తరచుగా జరుగు తున్నట్లయితే వారికి నత్తి ఉందని అర్థం. ప్రపంచ నత్తి నివారణ అవగాహనా దినోత్సవమును ప్రతి సంవత్సరం అక్టోబరు 22న జరుపు కుంటారు. 1998, అక్టోబరు 22న 'ఇంటర్నేషనల్ ఫ్లూయెన్సీ అసోసియేషన్', 'ఇంటర్నేషనల్ స్టట్టెరింగ్ అసోసియేషన్', యూరోపియన్ లీగ్ ఆఫ్ స్టట్టెరింగ్ అసోసియేషన్' సంస్థలు సమావేశమై నత్తిపై ప్రజలకు అవగాహన కలిగించటం ద్వారా దానిని నివారించవచ్చని ఒక నిర్ధరణకు వచ్చాయి. అంతే కాకుండా ప్రతి సంవత్సరం అక్టోబరు 22న అంతర్జాతీయ నత్తి నివారణ అవగాహనా దినోత్సవం నిర్వహించాలని పిలుపు నిచ్చాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం పలు దేశాలు, సంస్థలు "నత్తి" నివారణ పట్ల అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నాయి. మనం మాట్లాడేటప్పుడు అక్షరాలు ఒక దాని తరువాత మరోటి నిర్దిష్ట సమయంలో ఉచ్చరించడం వలన ఇతరులకు ఆ ధ్వనులు స్పష్టంగా వినిపిస్తాయి. ఊపిరితిత్తుల నుండి బయటకు వచ్చేగాలి, స్వరపేటిక లోని స్వరతంత్రుల ప్రకంపనలతో స్వరంగా మారి బయటకు వచ్చే టప్పుడు నాలుక పలు విధాలుగా కదిలించడం వలన అనేక శబ్దాలు ఉచ్చరించ గలుగుతాము. ఈ ప్రక్రియ మొత్తం మెదడు పర్య వేక్షణలో అతివేగంగా జరుగుతూ కొన్ని సెకండ్ల వ్యవధిలోనే పూర్తవు తుంటుంది. అయితే ఈ ప్రక్రియలో ఒక్కోసారి కొన్ని అసమానతలు తలెత్తి స్వరతంత్రులు సరైన సమయానికి తెరచుకోక పోవడం, నాలుక నిర్దిష్ట సమయంలో కదలక పోవడం లేదా నాలుక ఒకే చోట ఎక్కువ సేపు ఉండిపోవడం వలన శబ్దాలు, పదాలు, వాక్యాలు ఆగి ఆగి రావడం లేదా అవే ధ్వనులు మళ్ళీ మళ్ళీ రావడం జరుగుతుంది. పుట్టుకతో వినికిడి సమస్య ఉన్న వారికి మాటలు నత్తిగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. కొంత మందిలో భయం, టెన్షన్, ఇతరులను అనుకరించడం వల్ల, వంశపారంపర్యంగా నత్తి వస్తుంది. కొందరిలో ఒక అక్షరం బదులు ఇంకొక అక్షరం పలుకు తుంటుంది. వీటిని స్పీచ్ థెరపీతో నయం చేయవచ్చు. నేటి రోజుల్లో చిన్న పిల్లలు నత్తినత్తిగా మాట్లాడటం ఒక సాధారణ సమస్యగా మారింది. ముఖ్యంగా ఈ సమస్య 2సంవ త్సరాల నుండి 5ఏళ్ళ మధ్య ఉంటుంది. చిన్న పిల్లలు నత్తి నత్తిగా మాట్లాడటాన్ని ఇంగ్లిష్‌లో స్టామరింగ్ లేదా స్టట్టరింగ్ అంటారు. ఒక పదాన్ని ఉచ్చరించే సమయంలో తొలి అక్షరాన్ని పదే పదే పలుకుతూ ఉండటం, లేదా ఆ పదాన్ని గబుక్కున ఉచ్చరించలేక అదే మాటను మళ్లీ మళ్లీ అంటుం డటం, ఒక్కోసారి మాట ఆగిపోయి ఒక పట్టాన గొంతు పెగిలి బయటకు రాకుండా ఉండటం... ఇవన్నీ స్టామరింగ్ లేదా స్టట్టరింగ్‌లో భాగమే. స్టామరింగ్ అన్నది చాలా సాధారణ సమస్య. నత్తికి చాలా కారణాలు ఉన్నాయి. జన్యుపర మైన, న్యూరో ఫిజియలాజికల్ మార్పుల వల్ల ఒక్కోసారి నత్తి రావచ్చు. నత్తి ఉన్న పిల్లల్లో కొందరికి వినికిడి సమస్య కూడా ఉండవచ్చు. కాబట్టి పై సమస్యలు ఉన్నాయా లేదా అని పరీక్షించడం చాలా ముఖ్యం. పిల్లల మానసిక స్థితిని సరిగ్గా అర్థం చేసుకోకుండా వారిని ఇతరులతో పోల్చిచూడటం, వాళ్లపై ఒత్తిడి పెంచడం వంటి కారణాలతో స్టామరింగ్ ఇంకా ఎక్కువ కావచ్చు. మాటలు నేర్చుకునే వయసు పిల్లల్లో స్టామరింగ్ అన్నది చాలా సాధారణంగా కనిపించే సమస్య. అయితే వాళ్లలో వయసు పెరుగుతున్న కొద్దీ సమస్య తగ్గుతూ ఉంటుంది. పిల్లల్లో ఒకవేళ స్టామరింగ్ ఉంటే... ఐదేళ్లు వచ్చేనాటికి 65 శాతం మంది పిల్లల్లో, యుక్తవయసు వచ్చేదానికి ముందుగా 75 శాతం మందిలో ఈ సమస్య తగ్గిపోతుంది. నత్తి బాలికలంటే బాలురలో నాలుగు రెట్లు అధికంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. 15 మిలియన్ల మందికి నత్తి ఉంటే అందులో అధికంగా పిల్లలే ఉన్నారని అంచనా. రెండు నుంచి ఏడు సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కొందరిలో అకస్మికంగా నత్తి మాటలు వస్తాయి. కొంతకాలం కొనసాగుతాయి. నత్తిగా మాట్లాడే వారిని ఎగతాళి చేయకూడదు. ఇతరులు ఎగతాళి చేసిన కొద్దీ వారి సమస్య మరింత పెరగగలదు. నత్తి అనేది రోగం కాదు, వీరిలో శారీరకంగా ఎటువంటి సమస్యలూ ఉండవు. అందువలన మందులు శస్త్ర చికిత్సల వలన ఇది నయం కాదు, కాని వారిలో మానసిక ఒత్తిడిని, భయాన్ని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానం ద్వారా నత్తిని నయం చేయవచ్చు. ఈ ప్రత్యేక చికిత్సా విధానంలో మాట్లాడే క్రమంలో స్వరతంత్రులు, నాలుక, పెదవుల కదలికలు, గాలి సరఫరా లోని అసమానతలు సరిచేయడం, వాటిని సమన్వయంతో పని చేయించ గలడం జరుగుతుంది, తద్వారా నత్తి ఉన్నవారు మామూలుగా మాట్లాడ గలుగుతారు. వాస్తవంగా జబ్బు కాదు. ఇబ్బంది మాత్రమే. మాటలు తడబడుతున్నా, ఆగుతూ, సాగుతూ ముక్కలు ముక్కలుగా వస్తున్నా నిపుణులను సంప్ర దించాలి. స్పీచ్ థెరపీ చేస్తే నత్తి నూరు శాతం తగ్గుతుంది. వయస్సును బట్టి థెరపీ ఉంటుంది. స్పీచ్ ట్రైనింగ్ ద్వారా సాధారణం గానే మాట్లాడేలా చేయవచ్చు. నత్తి ఉన్న పిల్లలు మాట్లాడు తున్నప్పుడు వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. వాళ్లను తొందర పెట్ట కూడదు. వాళ్లకు మాట మాట్లాడు తున్నప్పుడు నత్తి వస్తుంటే వాళ్ల తరఫున మనమే మాట్లాడ కూడదు. వాళ్లు మాట్లాడు తుండగా మధ్యలోనే అందుకుని మాట్లాడ కూడదు. వాళ్లు చెప్పదలచు కున్నది పూర్తిగా చెప్పే వరకూ ఆగి వినాలి. వాళ్లను పూర్తిగా మాట్లాడ నిచ్చేలా ప్రోత్సహించాలి. స్పీచ్ ఫ్లుయెన్సీ, స్టామరింగ్ మాడిఫికేషన్ వంటి స్పీచ్‌థెరపీ ప్రక్రియల ద్వారా మంచి ప్రయోజనం ఉంటుంది. చాలా మంది భాషావేత్తలు, వక్తలు ప్రాక్టీస్ ద్వారా నత్తిని జయించిన వారు ఉన్నారు. నత్తిని అధిగమించాలి అనుకున్నవారు ఈఎన్‌టీ నిపుణులను, స్పీచ్ థెరపిస్ట్‌లను సంప్రదించాలి. అదే సమయంలో ఈ సమస్యకు ఇంట్లో కూడా కొన్ని సాధారణ విధానాలు మరియు పద్దతులను ఉపయోగించి సమస్యను అధిగమించవచ్చు.

# శక్తిని ఆదా చేస్తే ఉత్పత్తి చేసినట్లే..!

విద్యుత్తు వెలుగుల్లేని గృహం సూర్యుడు లేని భూగ్రహంతో సమానం. డిజిటల్ యుగంలో మనుషుల్ని నడిపే ఏకైక సాధనం శక్తి మాత్రమే. స్మార్ట్ ఫోన్ పలకాలన్నా, కరెంట్ బల్బు వెలుగులు చిమ్మాలన్నా, టివీ బొమ్మ ఆడాలన్నా, విశ్వాన్ని కుగ్రామం చేయాలన్నా, ప్రయాణం చేయాలన్నా, బాయి మోటారు సాగు తాగు నీరు తోడాలన్నా, ప్రగతి పరుగులు పెట్టాలన్నా, కిచెన్ ఉపకరణాలు నడవాలన్నా, పరిశ్రమలు ఉత్పత్తి చేయాలన్నా, ప్రపంచ మానవాళి ఊపిరి పీల్చాలన్నా, సంటోడికి ముద్ద దిగాలన్నా, చివరికి శవ దహనం చేయాలన్నా కావలసింది ఒకే ఏదో ఒక శక్తి రూపం, సర్వ కార్య సాధకం. అది ప్రత్యామ్నాయమే లేని ప్రగతిరథం. పవర్ లేని జీవితం చీకటిమయం. గృహ, పారిశ్రామిక, రవాణ, కార్యాలయ రంగాల్లో శక్తి వినియోగం అనివార్యమైంది. నాటి రాతియుగం నుంచి నేటి నానో డిజిటల్ యుగం వరకు నరులను నడిపించేది శక్తి, పవర్ లేదా విద్యుత్ ఒక్కటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 850 మిలియన్ల ప్రజలకు విద్యుత్తు సదుపాయం లేదని, 3.5 బిలియన్ల ప్రజలకు క్లీన్ కుకింగ్ ఎనర్జీ అందుబాటులో లేదని తెలుస్తున్నది.

ఆధునిక మానవుని దినచర్యలో అనుక్షణం శక్తి వినియోగం తప్పనిసరి. తలసరి శక్తి వినియోగం ఆధారంగా దేశ ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ఆధునిక స్థితికి ప్రపంచం చేరిన రోజులివి. దేశంలోని జనాభా సగటున వాడే శక్తి పరిమాణాన్ని బట్టి దేశ సంపన్నత లేదా ప్రగతి రేటు వివరించబడుతున్నది. శక్తి ఉత్పత్తి, వాడకం, సేవల విస్తరణతో దేశ భవిష్యత్తు నిర్వచించబడుతుంది. భూమాతకు ప్రసాధించిన అతి గొప్ప సహజ శక్తి వనరు సూర్యుడే. శక్తి వనరుల్లో తరిగే సాంప్రదాయ (పునరుత్పాదకం కాలేని) నాన్‌రెన్యువబుల్ శిలాజ ఇంధనాలు (బొగ్గు, వంట చెరుకు, పెట్రోలియం, సహజ వాయువు లాంటివి), తరగని సాంప్రదాయేతర పునరుత్పాదక ఇంధనాలు (సౌరశక్తి, పవనశక్తి, అలలశక్తి, భూఉష్ణం, బయోమాస్ లాంటివి) ఉంటాయి. పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య, రవాణ, వ్యవసాయం, గృహావసరాలు వంటి రంగాల్లో శక్తి వినియోగమే వాటికి ప్రాణ సమానం. విద్యుచ్ఛక్తితోనే గ్రామీణ వ్యవసాయాధార ప్రగతి సహితం సుసాధ్యపడుతుంది.

తరిగే సాంప్రదాయ శిలాజ ఇంధన వినియోగం జరుగుతున్నప్పటికీ, వీటితో పర్యావరణానికి, జీవ మనుగడకు హాని కలుగుట అనివార్యమని గమనించాలి. శిలాజ ఇంధనాల వాడకంతో అడవుల నరికివేత, ఇంధన నిల్వలు తరుగుతూ కొరత ఏర్పడడం, పర్యావరణ కాలుష్యం, అనారోగ్యం, జీవవైవిధ్యానికి విఘాతం లాంటి దుష్ఫలితాలు ఏర్పడుతాయి. శిలాజ ఇంధన వినియోగాలను తగ్గిస్తూ, భవిష్యత్తులో ఆశాజనకమైన పర్యావరణహిత సాంప్రదాయేతర పునరుత్పత్తి చేయదగిన శక్తి వనరుల వాడకాన్ని ఆశ్రయించాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తి వనరుల వాడకం, శక్తి ఉత్పత్తి, ఇంధన వనరులను ఆదా చేస్తూ వినియోగించడం, శక్తి ప్రాధాన్యతలను వివరించడం లాంటి అనేక అంశాలను సాధారణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి యేటా 22 అక్టోబర్ రోజున "ప్రపంచ శక్తి దినం (వరల్డ్ ఎనర్జీ డే)" పాటిస్తారు.

ఇండియాలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చరిత్ర డార్జిలింగ్‌లో 1897లో పారంభమైంది. 1902లో ప్రథమ హైడ్రోపవర్ స్టేషన్ శివసముద్రం, కర్నాటకలో వెలిసింది. స్వాతంత్ర్యానంతరం శక్తి మంత్రిత్వశాఖ ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల స్థాపన, రవాణ, పంపిణి చేయడం పెద్ద ఎత్తున ప్రారంభమైంది. యన్‌టిపిసి,, యన్‌హెచ్‌పిసి, యన్‌ఈఈపిసిఓ, పిజిసిఐయల్, యన్‌పిజి లాంటి కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థలు క్రియాశీలంగా విద్యుత్ ఉత్పత్తి, రవాణ మరియు పంపిణీల పని చేస్తున్నాయి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తూ, పవర్ ప్రొడక్షన్‌కు సహకరిస్తోంది. విద్యుత్తును ఆదా చేయడం ఉత్పత్తి చేయడంతో సమానమని ప్రతి ఒక్కరు భావించాలి. అనవసర విద్యుత్ వాడకాన్ని విచక్షణతో తగ్గించాలి. గృహాల్లో వ్యర్థంగా నడుస్తున్న ఫ్యాన్లు, లైట్లు, ఏసి, నీటి కులాయిలను ఆపేయాలి. వాహనాలను కాలక్షేప పనులకు వినియోగించరాదు. ప్రజారవాణాను అధికంగా వాడుకోవాలి. తక్కువ శక్తిని వినియోగించుకునే యల్‌ఈడి బల్బులను, శక్తిని ఆదా చేసే ఫ్రిజ్, ఏసి, వాషింగ్ మిషిన్లను వాడాలి. శక్తి వినియోగం తక్కువగా ఉండే దిన చర్యను పాటించాలి. గీజర్ల వాడకాన్ని వీలైనంత తగ్గించాలి. ఇంటిని ఫాల్స్ రూఫింగ్ చేయించాలి. విద్యుత్తును ఉచితంగా అందిస్తే వ్యర్థం ఎక్కువ అవుతుంది. ఇంటి నిర్మాణంలో మెళుకువలతో విద్యుత్తు వాడకాన్ని తగ్గించవచ్చు. శిలాజ ఇంధనాలను పొదుపు చేస్తే, కాలుష్యాన్ని తగ్గించినట్లే అని గర్వపడాలి. ప్రపంచ జనాభాలో 13 శాతం మందికి విద్యుత్తు అందడం లేదని తెలుసుకొని విలాసాల కోసం విద్యుత్తును అనవసరంగా వ్యర్థం చేయరాదు. పవర్ లేని సమాజం ఆర్థిక సంక్షోభంలో అవస్థలు పడుతుందని తెలుసుకోవాలి. జీవన ప్రమాణాలను పెంచేది శక్తి వినియోగం మాత్రమే. ప్రతి ఇంటికి సౌరశక్తిని విధిగా అందించాలి. ఒక రోజు తిండి లేకపోయినా మనిషి బతకగలడు, కాని ఒక్క క్షణం పవర్ లేకపోతే మనిషి ఊపిరి ఆగి పోయినంత పని అవుతున్నది. అంతటి అత్యవసర శక్తిని యుక్తితో ఆదా చేస్తూ, జాతీయాభివృద్ధిలో భాగస్వాములం అవుదాం.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య...



ప్రజాబలం దినపత్రిక పాపన్నపేట, మెదక్ 21.10.2024 ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పాత లింగాయపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన కమ్మరి లింగం చారీ (36) హైదరాబాదులో మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల దసరా పండుగ కోసం గ్రామానికి వచ్చి అప్పటినుండి అక్కడే ఉంటున్నాడు. గత కొన్ని నెలలుగా పని సరిగా లేక ఆర్థిక ఇబ్బంది కలిగింది. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో లింగం తరచూ అప్పులు తీర్చే విషయంలో బాధపడుతూ ఉండేవాడు. మనస్తాపం చెందిన లింగం సోమవారం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాసేపటికి స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు దృశ్యాన్ని పరిశీలించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి అన్న సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...



ప్రజాబలం దినపత్రిక పాపన్నపేట, మెదక్ 21.10.2024చికిత్స పొందుతూ ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...ఏడుపాయల వనదుర్గామాత ఆలయం వద్ద హరితా హొటల్ సమీపంలో సుమారు తెలుపు రంగు చొక్కా, దోతీ ధరించి ఉన్న 65-70ఏళ్ల వయస్సు ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి నీరసించి లేవలేని స్థితిలో పడి ఉన్నాడు.దీంతో అటుగా వెళ్లిన స్థానికులు ఆదివారం గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం అతన్ని 108లో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్థరాత్రి మృతి చెందాడు. నాగ్సాన్పల్లి పంచాయతీ కార్యదర్శి దుర్గాభవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఫోన్.నం.87126 57920 ను సంప్రదించాలని సూచించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండల కేంద్రానికి చెందిన కోరల్ల శ్వేత తాను ఎల్లక్కపేట శివారులో పట్టా భూమి కలిగి ఉన్నానని, ధరణి రికార్డులలో ఇట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపుతోందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో మందమర్రి పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ భవనం కొరకు కేటాయించిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇట్టి భూమి కబ్జాలకు గురి కాకుండా ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. కాసిపేట మండలం పెద్ద ధర్మారం గ్రామానికి చెందిన సంకూరి రాజలింగు తనకు కాసిపేట శివారులో ఉన్న పట్టా భూమి మామిడిగూడ చెరువులో ముంపుకు గురైనట్లుగా ఆన్లైన్లో చూపుతోందని, ఈ పొరపాటును సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం పొనకల్ సెక్టార్ గోండుగూడ అంగన్ వాడి కేంద్రంలో సహాయకురాలిగా ఉన్న డి. నాగమణి తాను 5 సంవత్సరాలుగా ఇదే కేంద్రంలో పని చేస్తున్నానని, తనను ధర్మారం అంగన్వాడి కేంద్రానికి బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట ఇటిక్యాల గ్రామానికి చెందిన బుద్దే పోచయ్య తాను ఉంటున్న ఇల్లు తన పూర్వీకుల నుండి సంక్రమించిందని, ఇట్టి ఇల్లు గల భూమి ఆబాది (గ్రామకంఠం)లో ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-టి మండలం రైల్వేకాలనీకి చెందిన మల్కరి లక్ష్మి తన అత్తమ్మ తాండూర్ తహసిల్దార్ కార్యాలయంలో వి.ఆర్.ఏ.గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్య రీత్యా మృతి చెందారని, తన భర్త కూడా మృతి చెందారని, ఎవరు లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నానని, తనకు వారసత్వంగా అట్టి వి.ఆర్.ఏ. ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ల శివారుకు చెందిన రంగు ఈశ్వర్, రంగు శంకర్, రంగు మల్లేష్, రంగు రాజయ్యలు తమకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఇట్టి భూమికి వేరువేరుగా పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామస్తులు తమ గ్రామ పరిధిలోని చెరువుకు సంబంధించిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నక్షా ప్రకారం చెరువు భూమిని స్వాధీన పరుచుకుని కాపాడాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 21 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి 21 : మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎం.ఎల్.సి. నియోజకవర్గ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ఎన్నికల అధికారులతో ఓటు హక్కు నమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కును పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి.కొరకు ఫారం-19,పట్టభద్రుల ఎం.ఎల్.సి.కొరకు ఫారం-18 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు.స్వీప్ యాక్టివిటీస్ ప్రారంభించాలని, దివ్యాంగులు, అంధులు, ట్రాన్స్ జెండర్లు, వయోవృద్ధులు,18 సంవత్సరాలు వయస్సు నిండి అర్హత గల వారిని ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కార్యచరణ అమలుపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎం.ఎల్.సి. ఎన్నికలకు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగించే విధంగా విస్తృత స్థాయి ప్రచారం నిర్వహించాలని, ప్రజల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని,కరపత్రాలు పంపిణీ చేయాలని, ఆటోల వెనుక స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆడియో,వీడియో సాధనాల ద్వారా ప్రచారం నిర్వహించాలని, అన్ని కళాశాలల్లో ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి ర్యాలీలు, 2కె రన్ కార్యక్రమాలు, షాపింగ్ మాల్స్ వద్ద అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఆదివాసీ, గిరిజన ప్రాంతాలలో ప్రచారం నిర్వహించి అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ద్వారా దినపత్రికలు, ఎలక్ట్రానిక్, కేబుల్ చానళ్ళ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ యాక్టివిటీస్పై సమావేశాలు నిర్వహించి ప్రణాళికబద్ధంగా కార్యచరణ అమలు చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సమన్వయంతో గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా చేపట్టవలసిన కార్యక్రమాలతో కార్యచరణ రూపొందించి పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, భూ సేకరణ ప్రత్యేక అధికారి డి.చంద్రకళ, మంచిర్యాల తహశిల్దార్ రఫతుల్లా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 న మినీ జాబ్ మేళా జిల్లా ఉపాధికల్పన అధికారి రజనికిరణ్

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలో ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గం?లకు మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధికల్పన అధికారి రజనికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్-మంచిర్యాల సంస్థలో ఖాళీగా ఉన్న 40 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి 18-30 సం॥ల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9110368501, 9640731731 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రజావాణి లో 71 ఫిర్యాదులు.

## ప్రజలకు మంచి త్రాగునీరు అందించాలి, సంజీవ్ రావు పేట ఘటన పునరావృతం కాకూడదు నీటి నాణ్యతను కాపాడటానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి అక్టోబర్ 21 ప్రజ బలం ప్రతినిధి: సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 71 ఫిర్యాదులు ప్రజల నుంచి అందాయి. ప్రజలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ ఓ పద్మజ రాణి, ఆర్ డి ఓ రాజులకు వివరించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు . ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ఆశిస్తూ అర్జీలు సమర్పించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు వాటిని సత్వరమే పరిశీలించి పరిష్కారం చూపాలని కలెక్టర్ అన్నారు.

మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం:

ప్రజావాణి అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు మంచి త్రాగునీరు అందించాలని అధికారులకు సూచించారు. త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిరంతరం జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే, జిల్లా పరిధిలోని గ్రామాలకు ప్రత్యేక అధికారుల పర్యటన నివేదికలు ప్రతి నెల సమర్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామ పర్యటనలు ముందుగా ప్లాన్ చేసి ప్రతి గ్రామాన్ని కవర్ చేయాల్సిన బాధ్యతను అధికారులు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. శానిటేషన్ మరియు త్రాగునీటి సమస్యలను ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల , గ్రామపంచాయతీ సిబ్బందిని సక్రమంగా విధులు నిర్వహించడానికి ప్రేరేపించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నారాయణ్ ఖేడ్ మండలంలోని సంజీవ్ రావు పేట గ్రామంలో కలుషిత నీటి వల్ల చోటు చేసుకున్న ఘటనను దృష్టిలో ఉంచుకొని, ఇలాంటి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.





మండల ప్రత్యేక అధికారులు గ్రామాల పర్యటనలు చేపట్టి, పంచాయతీ సెక్రటరీల విధులు సక్రమంగా నిర్వహించబడుతున్నాయా అని తనిఖీ చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి రోజు బ్లీచింగ్ పౌడర్ వాడకంతో శానిటేషన్ పనులు చేయాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి వాటికి క్లోరినేషన్ విధానం నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల మూడు సార్లు వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి, నీటి నాణ్యతను కాపాడటానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు అందించారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యా, వాతావరణాన్ని అందించాలని, అలాగే మెనూ ప్రకారం విద్యార్థులకు సరైన భోజనాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో జిల్లా ప్రతిష్టత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ప్రతిభ చూపేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన పాలకేంద్రాలే టార్గెట్ గా ఘరానా మోసానికి తెరతీసిన ఏరంశెట్టి .కృష్ణారావు




జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 21నూతనంగా ఏర్పాటు చేసే పాల కేంద్రాలను టార్గెట్ చేసుకొని కోట్ల కోట్లు దండుకొని పరారైన ఏరంశెట్టి. కృష్ణ రావు వివరాల్లోకి వెళితే జమ్మికుంట మండల పరిధిలోని నూతనంగా ఏర్పాటైన పాల కేంద్రంలో మేనేజర్ గా జాయిన్ అయినా కృష్ణారావు దాని పూర్తి బాధ్యతలు నిర్వహిస్తూ యజమానియానికి తెలియకుండా కోట్ల రూపాయలు దండుకున్నా ఘటన వెలుగులోకి వచ్చింది.సదరు యజమాని నూతనంగా ఏర్పాటు చేసిన పాల కేంద్రంలో లాభాలు లేకున్నా కానీ కోట్లలో నష్టం ఎలా వస్తుందా అని ఆరా తీస్తే ఘరానా మోసం బయటపడింది. కృష్ణారావును యజమాని నిలదీస్తే మీ పాల కేంద్రంలో పనిచేయని చెప్పి పరారై వెళ్లిపోయాడు. యజమాని పాల కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారా పాల కేంద్రానికి పాల దిగుమతి కాకుండానే దిగుమతి చేసుకున్నట్లు రికార్డుల సృష్టించి సుమారు మూడు కోట్ల 20 లక్షల రూపాయలను కృష్ణారావు కాజేశాడు. రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించిన యజమాని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేశారన్న విషయం తెలుసుకున్న కృష్ణారావు కొంతమంది మధ్యవర్తులతో యజమానికి సమాచారం అందించి మాట్లాడుకుందాం కేసులు వద్దని యజమాని దగ్గరికి వచ్చి ఇది మొదటి తప్పుగా భావించి నేను ఏవైతే తప్పుడు రికార్డు సృష్టించి మూడు కోట్ల రూపాయలు కాజేశాను వాటిని మీకు ఇస్తాను అని మధ్యవర్తులతో ఒప్పంద పత్రాలు వ్రాయించి ఇచ్చాడు. యజమాని అనేక వ్యాపార రంగాలు ఉన్న సందర్భంగా ఒక వ్యక్తిని నమ్మి సంస్థను అప్పజెప్పి పోతే ఈ విధంగా మోసం చేయడాని జీవించుకోలేకపోతున్న యజమాని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఉండాలంటే కృష్ణారావు లాంటి వారితో వ్యాపారం చేస్తే వ్యాపారవేత్తలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పత్రికలకు తెలిపారు.

# సీఎం కప్జిల్లా యువజన క్రీడల అధికారి జి. వి. రావు




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 20:తెలంగాణ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ అక్టోబర్ మూడో తేదీన గౌరవ ముఖ్యమంత్రివర్యులు చేతుల మీదుగా ఎల్బీ స్టేడియం హైదరాబాదులో ప్రారంభించడం జరిగింది మరియు ఈ టార్చ్ 32 జిల్లాలు తిరుగుతూ ఆదివారం సాయంత్రం మేడ్చల్ జిల్లాకు రావడం జరిగింది.

అలాగే జిల్లా యువజన మరియు క్రీడల శాఖ, మేడ్చల్ మల్కాజ్గిరి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 8 గంటలకు తూముకుంట ఎక్స్ రోడ్డు నుండి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ వరకు టార్చ్ ర్యాలీ నిర్వహించడమైనది దీనికి ముఖ్యఅతిథిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్, శ్రీ శివసేన రెడ్డి గారు మరియు సీనియర్ ప్లేయర్ మర్రి లక్ష్మారెడ్డి గారు అలాగే 450 విద్యార్థులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

### ఎమ్మెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిలా పనిచేస్తా
### నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతా
### వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా
### లక్షెట్టిపేటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ అక్టోబర్ 21 : రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఎమెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థి,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు హై స్కూల్,జూనియర్,డిగ్రీ,కేజీబీవీ,ఆదర్శ పాఠశాలలతో పాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.అనంతరం ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడుతూ... పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు.విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్,ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన,నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు.ఎమెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు.మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని వెల్లడించారు.ఈ యాప్ లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.అయన వెంట పట్టభద్రులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కృషి

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి



ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ అక్టోబర్ 21 : మహిళల అభివృద్ధికి తెలంగాణాలోని కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి పేర్కొన్నారు. శుక్రవారం అయన మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రభుత్వం అందజేసిన చీరలను స్థానిక నాయకులతో కలిసి మహిళ సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, మహిళా అభివృద్దే ధ్యేయంగా మహిళలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుంచు రవి, నాయకులు బియ్యాల సుధాకర్, ముత్తె సుధాకర్,కోట అంజ గౌడ్, చాతరాజు రమేష్ తో పాటు పంచాయితీ సెక్రటరీ,ఐకేపీ సిఎలు,మహిళ సమాఖ్య సభ్యులు, పాల్గొన్నారు.

## రక్త దాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్త దానం చేసిన జిల్లా ఎస్పీ

## డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

## అమరుల త్యాగాలు మరువలేనివి:

## జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్

ప్రజాబలం దినపత్రిక మెదక్ జిల్లా నియోజకవర్గం 21.10.2024: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు.

103 యూనిట్ల రక్త దానం

రక్తదానం ప్రాణదానం రక్తదానంపై అపోహలు వద్దు:జిల్లా ఎస్పీ.



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ రక్త దాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్త దానం చేయడం జరిగింది.ఈరక్త దానంలో జిల్లా ఎస్పీ గారితో పాటు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ .ఎస్.మహేందర్ రక్త దానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరులైన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ.. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ తరుపున ప్రగాఢ సంతాపన్ని ప్రకటించారు. అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం సంఘవిద్రోహశక్తులచే పోరాడి ప్రాణత్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాలను వెలకట్టలేనివని కొనియాడారు. అలాగే థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బులతోబాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని ఎస్పీ అన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దన్నారు.

ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పోలీసులతోపాటు, ప్రజలు, యువకులు రక్త దానం చేయడం జరిగిందని తెలిపారు.

ఈ రక్తదాన కార్యక్రమంలో జిల్లా డిఎస్పీ లు,సీఐ లు ఎస్సై లు, రెడ్ క్రాస్ సొసైటీ వారు, పోలీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు

# సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరావు
### పత్తి పంట ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి
### పత్తి రైతుకు మద్దతు ధర లభించేలా పటిష్ట చర్యలు
### గుర్రాలపాడులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 21 (ప్రజాబలం) రైతులు సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు మంత్రి ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా పి శ్రీజ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వాతావరణ సమస్యల కారణంగా పంటలలో తేమ ఉంటుందని, రైతులు ఓపికగా పంట ఆర బెట్టుకొని, తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేలా చూసుకోవాలని అప్పుడే మనకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఉన్న తూకం నాణ్యతను తూనికలు, కొలతల అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని అన్నారు అధిక వర్షాలు పడటంతో దిగుబడి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు కష్టాలలో ఉన్నారని, ప్రభుత్వం సిసిఐ ను అప్రమత్తం చేస్తూ రాష్ట్రంలో 44 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పండిన పత్తి పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు సీసీఐ అధికారులు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు పత్తి పంటకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే అధికంగా చెల్లిస్తేనే రైతులు పంట అమ్మాలని, ఇంటి దగ్గరే రైతులు పత్తి పంట ఆర బెట్టుకొని తీసుకుని



రావాలని అన్నారు పత్తి మిర్చి పంటలు పండించే రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు దిశగా దృష్టి సారించాలని అన్నారు వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ సమస్యలు ఆయిల్ పామ్ పంటకు ఉండవని అన్నారు సాంప్రదాయ వ్యవసాయం చేసి నష్టపోయే కంటే లాభదాయక పంటలు, ఒకే భూమిలో రెండు, మూడు పంటలు పండించే దిశగా రైతులు ప్రయాణించాలని మంత్రి సూచించారు ప్రభుత్వానికి నష్టం వచ్చినప్పటికీ రైతులు పండించిన అన్ని రకాల పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సోయాబీన్, పెసర్లు, కందులు, మొక్క జొన్నలు వంటి పంటలు కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు మద్దతు ధర పొందే అంశంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి అన్నారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరదల కారణంగా పంటలలో తేమ శాతం అధికంగా ఉండటం రావాల్సిన పంట దిగుబడి తగ్గడం వంటి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. పత్తి పంట ఆరబెట్టుకొని తీసుకొని వస్తే ఖమ్మం జిల్లాలో ఉన్న 9 జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులలో ప్రైవేట్ వ్యాపారులు సైతం పత్తి కొనుగోలు చేస్తారని, అక్కడ మద్దతు ధర, కటింగ్ వంటి సమస్యలు ఉంటే సమాచారం అందించాలని, రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు సీసీఐ తేమ శాతం అంశంలో రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నెంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారభించడం జరిగిందని, దీని ద్వారా రైతులు పత్తి అమ్మకం అర్హత అమ్మకాల వివరాలు, తరుగు స్లిప్, చెల్లింపు స్థితి, సిసిఐ సెంటర్లలో వేచించే సమయం, కొనుగోలు వంటి అంశాలను తెలుసుకోవచ్చునార్రు దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు కార్యక్రమంలో పత్తి మద్దతు ధర, రైతులకు సూచనలకు సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు ఖమ్మం ఆర్డీవో జి. గణేష్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నాయకులు వెంకటనారాయణ కళ్లెం వెంకట్ రెడ్డి బానోత్ భాస్కర్ నాగేశ్వరరావు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం -2024

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్



ప్రజాబలం దినపత్రిక మెదక్ జిల్లా నియోజకవర్గం 21.10.2024: అయోడిన్ లోపం వల్ల ఏర్పడే రుగ్మతలను నివారించేందుకు పగడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తెలిపారు.

సమీకృత కలెక్టరేట్ కార్యాలయ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం -2024 దికార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

సోమవారం సమీకృత కలెక్టరేట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం 2024 సంబంధిత వైద్యాధికారులతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ అయోడిన్ కలిపిన ఉప్పును వాడే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అయోడిన్ లోపం వల్ల గైటర్ అనే వ్యాధి రావడం జరుగుతుందని ప్రజలు గమనించాలన్నారు.అయోడిన్ ఉప్పు వాడడం వల్ల గర్భస్రావం, మాతృ శిశు జననం, జనన లోపాలు అసంపూర్ణ పిండ మెదడు అభివృద్ధి, సమస్యల నుండి బయటపడవచ్చు అని చెప్పారు. మానసిక శారీరక ఎదుగుదల తక్కువ అభ్యసనా సామర్థ్యం ఎక్కువ మానసిక ఒత్తిడి పరీక్షల్లో ఫెయిల్ అయిన తాగుడు మాన లేకపోయినా ఇతర మానసిక సమస్యలతో బాధపడుతుంటే 14416టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమస్యను గుర్తు చేసుకోవచ్చని చెప్పారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ నవీన్, డాక్టర్ సృజన, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ రమ, ఇతర పి ఎస్ సి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

## శబరి మల పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్ నుండి శబరిమలకు ప్రారంభమైన అయ్యప్ప స్వాముల పాదయాత్రకు జెండా ఊపి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 120మంది అయ్యప్ప స్వాములు 1230కిలోమీటర్ల దూరం పాదయాత్రతో వెళ్ళడం వారి భక్తి భావానికి నిదర్శనమని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని చేపట్టిన స్వాములందరికి శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో వారు వారి కుటుంబ సభ్యులు, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.




# ఆరోగ్యం



## చింతపండు ఎక్కువగా ఉపయోగిస్తున్నారా!



భారతీయుల వంట గదిలో ఉండే వాటిలో చింతపండు తప్పనిసరి. ప్రతి ఒక్కరి వంట గదిలో చింతపండు తప్పనిసరిగా ఉంటుంది. ఈ చింతపండును ఎన్నో రకాల కూరల్లో కూడా ఉపయోగిస్తూ ఉంటారు. చింతపండు తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. చింతపండు వల్ల అనేక లాభాలు కూడా ఉన్నాయి. అలా అని చింత పండు ఎక్కువగా తినడం అసలు మంచిది కాదు. కొందరు కూరల్లో అలాగే మిగతా వాటిలో చింతపండును ఎక్కువగా వినియోగిస్తూ ఉంటారు. మరి చింతపండు ఎక్కువగా తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. చింతపండులో టార్టారిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్, సక్సినిక్ యాసిడ్, పెక్టిన్, టానిన్లు, ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, గ్లైకోసైడ్లు ఉంటాయి. అయితే రోజు 10 గ్రాముల చింతపండు తీసుకోవడం సురక్షితం అని చెప్తున్నారు. ఇంతకన్నా తక్కువ పరిమాణంలో తీసుకున్నా మంచిదేనట. చింతపండు ఎక్కువగా తీసుకుంటే అనేక సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే చింతపండు ఎక్కువగా తీసుకోవడం వల్ల దంతాల యొక్క నిర్మాణం దెబ్బతింటుందట. అదేవిధంగా పళ్ళ పై ఉండే ఎనామిలో దెబ్బతిని పళ్ళు బలహీనంగా మారతాయని చెబుతున్నారు. చింతపండులో టానిన్ లతో సహా అనేక సమ్మేళనాలు ఉంటాయి. వీటిని జీర్ణం చేసుకోవడం కొంచెం కష్టం.అధిక పరిమాణంలో చింతపండు తీసుకుంటే, కడుపు, జీర్ణశయాంతర ప్రేగులలో యాసిడ్ స్థాయిని పెంచుతుంది. ఇది గ్యాస్, యాసిడ్ రిఫ్లక్స్, ఇతర కడుపు సమస్యలను కలిగిస్తుందని చెబుతున్నారు. చింతపండును అధిక మోతాదులో తీసుకోవడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయట. మైకం, బలహీనత ఆవహిస్తాయి. గ్లూకోజ్ స్థాయిలను తగ్గించడానికి ఇప్పటికే మందులు వాడుతున్న వారు చింతపండు తీసుకోవడం అంతమంచిది కాదు. అలాగే గర్భధారణ సమయంలో చింతపండుకు దూరంగా ఉండటం మంచిదని చెబుతున్నారు. ఎందుకంటే గర్భిణీ స్త్రీలు చింతపండు ఎక్కువగా తీసుకోవడం అంత మంచిది కాదట. దీన్ని ఎక్కువగా తింటే శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇది కడుపులో పెరుగుతున్న శిశువుపై ప్రభావం చూపుతుందట. అంతేకాదు పాలిచ్చే తల్లులు కూడా చింతపండు తినకూడదని చెబుతున్నారు. చింతపండు ఎక్కువగా తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తడంతో పాటు వాంతులు విరోచనాలు అయ్యే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు.

## పైనాపిల్ తింటే క్యాన్సర్ రాదా!



పైనాపిల్.. పిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడే తినే పండ్లలో పైనాపిల్ కూడా ఒకటి. పైనాపిల్ కాస్త తీయగా కాస్త పుల్ల పుల్లగా ఉంటుంది అన్న విషయం మనందరికీ తెలిసిందే.వీటిని తినడానికి చాలా వరకు ఇష్టపడుతూ ఉంటారు.. అన్ని సీజన్ లలో మనకు ఈ పైనాపిల్ లభిస్తూ ఉంటుంది. ఇకపోతే పైనాపిల్ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇది జీర్ణక్రియ సక్రమంగా పనిచేయడంలో సహాయపడుతుంది. ఇది జుట్టు రాలడం తగ్గించడంలో సహాయపడుతుంది. రక్త నాళాల్లో రక్తం గడ్డకట్ట కుండా కాపాడుతుంది. ఆడవారికైతే నెలసరి సక్రమంగా వచ్చేందుకు తోడ్పడుతుంది. అయితే పైనాపిల్ తింటే క్యాన్సర్ రాదని చాలామంది అంటూ ఉంటారు. ఈ విషయం గురించి వైద్యులు ఏమంటున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పండిన పైనాపిల్ పండును తింటుంటే పళ్ళ నుండి రక్తం కారే స్కర్వే వ్యాధి రాకుండా రక్షణ కలిగిస్తుందట. పూర్తిగా పండని పైనాపిల్ రసం తీసుకుంటే కడుపులో పురుగులు చచ్చిపోతాయట. జ్వరం, కామెర్ల వంటి అనారోగ్యాలలో ఉన్న వారికి పైనాపిల్ జ్యూస్ తాగించటం ఎంతో మంచిదనీ వైద్యులు చెబుతున్నారు. పైనాపిల్ రసాన్ని ముఖానికి రాసుకుని మర్ధన చేస్తే ముఖ చర్మం కోమలంగా, అందంగా మారుతుందట. ఈ పండులోని ఎంజైములు ముఖ చర్మంలో నశించిన కణాలను తొలగిస్తాయట. అంతే కాకుండా నల్లటి మచ్చలను తొలగిస్తుందనీ చెబుతున్నారు. అలాగే ఈ పైనాపిల్ లోని ఎంజైమ్స్ వాపులను, నాసికా సంబంధమైన వ్యాధులను, టైఫాయిడ్ ని ఉపశమనం చేస్తుంది. పచ్చి పైనాపిల్ రసాన్ని తెగిన గాయా లపై వేస్తే రక్తస్రావం అరికడుతుందట. పైనాపిల్ రసాన్ని పచ్చకామెర్ల వ్యాధి, కాలేయ వ్యాధులు ఉన్నవారు ప్రతిరోజు ఈ రసాన్ని తాగితే మంచి ఫలితాలన్ని ఇస్తుందని చెబుతున్నారు. పైనాపిల్ లో ఉన్న ఫైబర్ కంటెంట్ అనేది మలబద్ధకం తగ్గించడానికి సహాయపడుతుంది. పైనాపిల్ లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల కంటి సమస్యలు దరిచేరకుండా చూస్తుందట. ఇందులో బీటా కెరోటిన్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కంటి చూపు బాగుండటానికి ఇది ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

## అధిక కొలెస్ట్రాల్ క్యాన్సర్‌కు కారణమా?

భారతదేశంలో కాలేయ వ్యాధుల కేసులు పెరుగుతున్నాయి. ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వంటి వ్యాధులు గతంలో కంటే ఇప్పుడు సర్వసాధారణమైపోతున్నాయి. కాలేయంలో క్యాన్సర్ కూడా ఉంది.చాలా సందర్భాలలో కాలేయ క్యాన్సర్ ఆలస్యంగా గుర్తించబడుతుంది. కాలేయ క్యాన్సర్‌లో అనేక రకాలు ఉన్నాయి. వీటిలో ఒకటి అత్యంత సాధారణరకం. ఈ క్యాన్సర్ ఫ్యాటీ లివర్ నుంచి మొదలవుతుంది. ఫ్యాటీ లివర్ వ్యాధికి చికిత్స చేయకుండా వదిలేస్తే, అది లివర్ సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. లివర్ సిర్రోసిస్ హెపాటోసెల్యులర్ కార్సినోమా లివర్ క్యాన్సర్‌కు దారి తీస్తుంది. కాలేయ ఫైబ్రోసిస్, సిర్రోసిస్, క్రానిక్ హెపటైటిస్ లేదా ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్నవారిలో హెపాటోసెల్లర్ కార్సినోమా అనేది కాలేయ క్యాన్సర్ అని నిపుణులు అంటున్నారు. చైనా లేదా ఆఫ్రికా వంటి ఇతర దేశాల కంటే భారతదేశంలో హెచ్‌సీసీ ప్రభావం తక్కువగా ఉంది. భారతదేశంలో హెచ్‌సిసి ప్రధానంగా హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) ఇన్‌ఫెక్షన్ వల్ల వస్తుంది. తర్వాత హెపటైటిస్ సి వస్తుంది. ఈ కాలేయ క్యాన్సర్ గురించి ప్రజలలో చాలా సమాచారం లేదు. దీని కారణంగా హెపాటోసెల్లర్ కార్సినోమా కాలేయ క్యాన్సర్ కేసులు చివరి దశలో కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో రోగి జీవితాన్ని కాపాడటం చాలా కష్టం అవుతుంది. ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌లోని మణిపాల్ హాస్పిటల్‌లోని లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, రోబోటిక్ సర్జరీ విభాగంలో డాక్టర్ రాజీవ్ లోచన్ హెపాటోసెల్లర్ కార్సినోమా క్యాన్సర్ దాని ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలను చూపించదని వివరించారు. హెపటైటిస్ బి లేదా సి ఇన్ఫెక్షన్ కాలేయాన్ని దెబ్బతీస్తుంది. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ - మెటబాలిజం-అసోసియేటెడ్ స్టీటోటిక్ లివర్ డిసీజ్ ప్రమాదాన్ని పెంచవచ్చు.

## నిద్రలేచిన వెంటనే తలనొప్పి వస్తే కారణాలు!



తలనొప్పి చాలా మందికి దీర్ఘకాలిక సమస్య. కొందరు తలనొప్పితో ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. అంటే వారికి అంత తీవ్రమైన తలనొప్పి. తలనొప్పికి కారణాలను పరిశీలిస్తే, జీవనశైలిలో చాలా తప్పులు ఉన్నాయి. అంటే రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడం, రోజూ పడుకునే ముందు కాఫీ లేదా ఆల్కహాల్ తాగడం. అంతే కాకుండా జన్యుపరమైన కారణాలతో పాటు అనేక ఇతర సమస్యల వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం, ఈ కథనంలో, ఉదయం తలనొప్పి ఎందుకు వస్తుంది , దానిని ఎలా నిర్వహించాలో వివరించబడింది.

నిద్ర సరిగా పట్టడం లేదు: ఉదయం నిద్రలేచిన వెంటనే మీకు తలనొప్పి వస్తే, అది నిద్రలేమి లేదా నిద్రలో తరచుగా మేల్కొనడం వల్ల కావచ్చు. కొందరికి రోజూ ఒకే సమయానికి పడుకునే అలవాటు ఉంటుంది. ఈ టైం మానేసి మార్చుకుంటే ఉదయం లేవగానే తలనొప్పి వస్తుంది. చాలా మందిలో శ్వాస తీసుకోవడం కొన్ని సెకన్ల పాటు ఆగిపోయి, పడుకున్నప్పుడు మళ్లీ ప్రారంభమవుతుంది అని మీరు గమనించి ఉండవచ్చు. ఇది సహజంగా శరీరంలో ఆక్సిజన్ కొరతకు కారణమవుతుంది , ఇది ఉదయం నిద్రలేచిన వెంటనే మైగ్రేన్ తలనొప్పికి దారితీస్తుంది. డీహైడ్రేషన్: మన శరీరంలో నీటి శాతం లేనప్పుడు, ఉదయాన్నే తలనొప్పి వస్తుంది. రాత్రి నిద్రపోతున్నప్పుడు, మన శరీరం చెమట రూపంలో శరీరంలోని నీటి శాతాన్ని కోల్పోతుంది. ఇది ఉదయం నిర్జలీకరణానికి దారితీస్తుంది. శరీరంలో సరైన , తగినంత నీరు లేకుంటే, ఇది ఉదయం తలనొప్పికి దారితీస్తుంది. కాబట్టి రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగడం మంచిది. ఇది ఉదయాన్నే తలనొప్పిని నివారిస్తుంది. పళ్ళు కొరుకుతూ: కొందరికి రాత్రి పడుకునేటప్పుడు పళ్ళు కొరికే అలవాటు ఉంటుంది . దీనినే బ్రక్సిజం అంటారు. ఇది మన దవడ దంతాలు , తలపై ఒత్తిడిని సృష్టిస్తుంది , తలనొప్పికి కారణమవుతుంది.

## పిచ్చిఆకులు అనుకునేరు.. దివ్యౌషధం..



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో జామకాయ ఒకటి. ఇది రుచిగా ఉండటంతోపాటు.. అనేక సమస్యలను దూరం చేస్తుంది. వీటిలోని పోషకాలు, విటమిన్లు మనల్ని ఆరోగ్యవంతంగా ఉంచడంలో సహాయపడతాయి..అయితే.. జామకాయతోపాటు.. దీని ఆకులు కూడా ఆరోగ్యానికి చాలా ఆరోగ్యకరమైనవి.. జామాకులు పలు సమస్యలను నివారించడంలో సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటున్నారు... ప్రధానంగా ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులను నేరుగా నమలవచ్చు లేదా ఈ ఆకులను ఉపయోగించి తయారుచేసిన డికాక్షన్ ను కూడా తీసుకోవచ్చు. జామ ఆకులు ఎలాంటి వ్యాధులను నియంత్రించడానికి సహాయపడుతాయో తెలుసుకోండి..రక్తంలో చక్కెర నియంత్రణ: జామ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి సహాయపడతాయి.. దీనిలోని పోషకాలు.. చక్కెర స్థాయి పెరగకుండా చేస్తుంది. అంతేకాకుండా ఆహారం నుంచి కార్బోహైడ్రేట్ల శోషణను నియంత్రించడంలో సహాయపడుతుంది. చర్మం - జుట్టు ఆరోగ్యానికి మేలు : జామ ఆకులతో తయారు చేసిన డికాషన్ తాగడం వల్ల చర్మం, జుట్టు సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది చర్మం, జుట్టు ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.గుండె జబ్బులను నివారిస్తుంది: జామాకుల నీరు తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఇది శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడంలో బాగా సహాయపడుతుంది. గుండె జబ్బులను నివారించడంలో కూడా ఇది ప్రభావవంతమైన పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: శరీరంలో రోగనిరోధకశక్తితీ పెంచుకోవాలనుకుంటే మీరు జామాకుల వాటర్ తాగవచ్చు. ఇందులో విటమిన్ సి మంచి మొత్తంలో ఉంటుంది. ఇది బలహీనమైన రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఇది బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.

## రాత్రిళ్లు కీరదోస తినే వారికి అలర్ట్..



బరువు తగ్గాలనుకునే వారు తప్పనిసరిగా తీసుకునే ఆహారాల్లో కీర దోస ముఖ్యమైనది. కీర దోసలో నీరు ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. శరీరంలోని వివిధ ఖనిజాల లోపాన్ని పూరించడంలో కూడా కీర దోస చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.అయితే ఇది ఎంత ఉపయోగకరం అయినా.. వీటిని రాంగ్ టైంలో తినడం చాలా హానికరం. అందుకే పోషకాహార నిపుణులు సాధారణంగా రాత్రిపూట కీర దోసలను ఎక్కువగా తినకూడదని సలహా ఇస్తున్నారు.రాత్రిపూట కీర దోస తింటే జలుబు వస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ ఈ ఆలోచన నిరాధారమైనది. అంతేకానీ రాత్రిపూట దోసకాయ తినకూడదని కాదు. దీన్ని మితంగా తీసుకోవడం వల్ల ఎలాంటి హాని ఉండదు.రాత్రిపూట దోసకాయ తినవద్దనడానికి ప్రధాన కారణం ఇందులోని పీచుపదార్థం. మధ్యాహ్నం-సాయంత్రం తర్వాత మన శారీరక శ్రమ తగ్గుతుంది. అందువల్ల రాత్రిళ్లు కీరదోస తింటే ఇందులోని పీచు పదార్థం సులభంగా జీర్ణం కాదు. ఫలితంగా, కడుపు ఉబ్బి, అపానవాయువు ఏర్పడుతుంది. నిద్ర కూడా పట్టదు.కాబట్టి పొట్ట సమస్యలుంటే కొన్ని రోజుల పాటు కీర దోస తినకపోవడమే మంచిది. ఇక దోసకాయను రెగ్యులర్ గా తినే అలవాటు ఉంటే.. మధ్యాహ్నం తినడం మంచిదని పోషకాహార నిపుణులు అంటున్నారు.



# వ్యాపారం



## చైనా, యూరప్‌లలో ఉద్యోగులను తొలగించనున్న నోకియా!




ప్రపంచ వ్యాప్తంగా పలు కార్పోరేట్ కంపెనీలు గత కొంత కాలంగా ఉద్యోగాల్లో కోత విధిస్తున్నాయి. తాజా బహుళజాతి టెలీ కమ్యూనికేషన్ సంస్థ నోకియా గ్రేటర్ చైనా అంతటా దాదాపు 2,000 మందిని తొలగించేందుకు రంగం సిద్ధం చేసింది. ఖర్చులను తగ్గించే ప్రయత్నాలలో భాగంగా యూరప్‌లో మరో 350 ఉద్యోగాలను తగ్గించాలని యోచిస్తోందని సమాచారం. ఐరోపాలో 350 మంది ఉద్యోగులను తొలగించేందుకు సంప్రదింపులు ప్రారంభించినట్లు నోకియా ప్రతినిధి ధృవీకరించారు. అయితే గ్రేటర్ చైనాపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. డిసెంబర్ 2023 నాటికి, నోకియా వార్షిక నివేదిక ప్రకారం గ్రేటర్ చైనాలో 10,400 మంది ఉద్యోగులు, ఐరోపాలో 37,400 మంది ఉద్యోగులు ఉన్నారు. ఒకప్పుడు నోకియాకు రెండవ అతిపెద్ద మార్కెట్ ఉన్న దేశం చైనా. కానీ పాశ్చాత్య దేశాలు 2019 నుండి హువాయ్ ని నిషేధించడం ప్రారంభించిన తర్వాత, నోకియా మరియు ఎరిక్సన్ రెండింటికీ చైనీస్ టెలికాం ఆపరేటర్ల నుండి ఒప్పందాలు తగ్గాయి. గత సంవత్సరం నోకియా ఉద్యోగ కోతలను ప్రకటించినప్పుడు, దాని మొత్తం ఉద్యోగుల సంఖ్య దాదాపు 86,000. అయితే 2026 నాటికి 72,000 %-% 77,000 మధ్య ఉద్యోగులకు తగ్గించాలని ప్రణాళిక వేసినట్లు సమాచారం. ప్రస్తుతం నోకియాలో 78,500 మంది ఉద్యోగులు ఉన్నారని అధికార ప్రతినిధి చెప్పారు.

## మాల్దీవులలో ఇకపై ఇండియన్ యూపీఐ..




మాల్దీవుల ప్రెసిడెంట్ మహమ్మద్ ముయిజ్జు క్యాబినెట్ సిఫార్సుపై భారతదేశం యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌ని ప్రారంభించాలని నిర్ణయించారు. మాల్దీవుల్లో ఖూ×ని ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మహమ్మద్ ముయిజ్జు ఆదివారం కోరారు. ముయిజు నిర్ణయం గురించి సమాచారం ఇస్తూ.. మాల్దీవుల అధ్యక్ష కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఈ నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. దీని వల్ల ఆర్థిక చేరిక, ఆర్థిక లావాదేవీల్లో సామర్థ్యం ఇంకా డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మాల్దీవులలో ఖూ×ని ప్రారంభించేందుకు ఒక ఏజెన్సీని ఏర్పాటు చేయాలని అధ్యక్షుడు ముయిజు ప్రకటించారు. మాల్దీవుల బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ కంపెనీలు, ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు ఇంకా ఫిన్‌టెక్ కంపెనీలను కూడా ఈ కన్సార్టియంలో చేర్చాలని ఆయన సూచించారు. మొహమ్మద్ ముయిజ్జు ట్రేడెనెట్ మాల్దీవులను కన్సార్టియంను ప్రధాన ఏజెన్సీగా నియమించారు. ఈ ఏడాది ఆగస్టులో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాల్దీవుల పర్యటన సందర్భంగా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌కు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశారు. మాల్దీవుల్లో డిజిటల్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ ట్రేడ్ ఆఫ్ మాల్దీవుల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

## త్వరలో సిఎన్‌జి ధరల సెగ



పర్యావరణ అనుకూల ఇంధనం సిఎన్‌జిపై కేంద్రం భారీగా ధరలు పెంచే పనిలో ఉంది. రాబోయే రోజుల్లో సిఎన్‌జి వాహన వినియోగదారులపై కిలోకు ధర రూ.4 నుంచి రూ.6 వరకు పెంచనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎక్సైజ్ సుంకం తగ్గించడంతో పెరుగుతున్న సిఎన్‌జి ధరలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా తెలిపాయి. సిఎన్‌జి సరఫరాలో ప్రభుత్వం 20శాతం కోత విధించింది. లెగసీ ఫీల్డ్ నుంచి ఉత్పత్తి చేసిన గ్యాస్ నగరాల్లోని రిటైల్ గ్యాస్ సరఫరాదారులకు పంపిస్తారు. ఈ గ్యాస్ సరఫరాలో ఏటా 5 శాతం కోత విధిస్తూ వస్తున్నారు. దీంతో సరఫరా తగ్గిపోవడంతో సిఎన్‌జి ధర పెరగనుంది. ఈ నేపథ్యంలోనే రాబోయే రోజుల్లో ధరలు పెరిగే అవకాశం ఉంది. త్వరలోనే మహారాష్ట్ర, జారండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం సిఎన్‌జిపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం సిఎన్‌జిపై 14 శాతం ఎక్సైస్ సుంకం అమల్లో ఉంది. దీన్ని తగ్గించినట్లయితే, రిటైలర్లు పెరిగిన ధరను వినియోగదారులకు బదిలీ చేయాల్సిన అవసరం లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముంబయి, ఢిల్లీతో పాటు పలు నగరాల్లోనూ సిఎన్‌జిపై ఆధారపడి అధికంగా వాహనాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో ధరల ప్రభావం ఓటర్లపై పడకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తుందని.. ఈ క్రమంలోనే సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే ఆలోచనలు ఉన్నట్లు చర్చ జరుగుతోంది. కాగా.. ఆయా రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే సిఎన్‌జిపై మళ్లీ ధరలు పెంచే అవకాశం ఉందని అనుమానాలు బలంగా వినపడుతోన్నాయి.

## ఎక్కువగా చదువుకుందని ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించిన కంపెనీ..!




అందరూ ఎంత చదివితే అంత మంచి ఉద్యోగం సాధించవచ్చని అనుకుంటారు. కానీ ఓ యువతి విషయంలో దీనికి వ్యతిరేకంగా జరిగింది. ఉన్నత స్థాయి విద్యార్హత ఉన్నందున కంపెనీ ఉద్యోగం ఇవ్వలేదు. అను శర్మ అనే యువతి విషయంలో ఇది జరిగింది. ఈ ఉద్యోగి స్టార్టప్‌లో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకుంది. కానీ ఆమె విద్యార్హత చాలా ఎక్కువ అని స్టార్టప్ ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించింది. తన తిరస్కరణ స్క్రీన్ షాట్‌ను అను శర్మ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. అను శర్మ గూగుల్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఓ స్టార్టప్‌లో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకుంది. ఆ పోస్ట్‌కి ఆమె అర్హత చాలా ఎక్కువ అని చెప్పి ఉద్యోగం ఇవ్వడానికి ఆ స్టార్టప్ నిరాకరించింది. స్టార్టప్ ప్రతిస్పందనగా.. 'మీ దరఖాస్తును సమీక్షించిన తర్వాత మీ క్వాలిఫికేషన్ ఉద్యోగ అర్హతకు మించి ఉందని తెలిసింది. అధిక అర్హతలు ఉన్న అభ్యర్థులు తరచూ తమ పనిలో అసంతృప్తితో ఉంటూ.. కొన్ని రోజులకే వెళ్లిపోతారని మా అనుభవంలో తెలుసుకున్నాం' అని ఆ కంపెనీ బదులిచ్చింది. ఈ మెసేజ్‌ను ఎక్స్‌లో షేర్ చేసిన అను శర్మ.. 'మంచి అర్హత కలిగి ఉంటే రిజెక్ట్ అవుతారని నాకు తెలియదు' అని రాసుకొచ్చింది. అని పేర్కొంది. అను శర్మ చేసిన ఈ పోస్ట్‌పై చాలా మంది స్పందిస్తున్నారు. వేల మంది ఈ పోస్ట్‌ను లైక్ చేస్తున్నారు. చాలా మంది దీన్ని రీపోస్ట్ చేశారు. దీనిపై వందలాది మంది వ్యాఖ్యానించారు.

## దేశంలోనే తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ బైక్..



దేశంలోనే తొలి ఫ్లెక్స్ ఫ్యూయల్ బైక్ వచ్చేసింది. దీన్ని సీబీ300ఎఫ్ పేరుతో హోండా విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.1.70 లక్షలు (ఎక్స్-షోరూమ్). దీని బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. ఈనెల చివరి వారం నుంచి హోండా బిగ్‌వింగ్ డీలర్‌షిప్‌లలో సీబీ300ఎఫ్ బైక్ అందుబాటులో ఉంటుంది. ఒకటి కంటే ఎక్కువ ఇంధనాలు కలిసి ఉండే మిశ్రమాలను ఫ్లెక్స్ ఫ్యూయల్ అని అంటారు. పెట్రోల్ం ఇథనాల్ లేదా మిథనాల్‌తో కూడా నడవడం ఈ బైక్ ప్రత్యేకత. ఈసందర్భంగా హోండా కంపెనీ ఎండీ, సీఈఓ సుత్సుము ఒటాని మీడియాతో మాట్లాడారు. "ఈ బైక్‌ను మార్కెట్లోకి విడుదల చేసినందుకు సంతోషంగా ఉంది. మా కంపెనీ ప్రయాణంలో సరికొత్త మైలురాయిగా ఇది నిలుస్తుంది. కార్బన్ ఉద్గారాలు వాతావరణంలోకి రిలీజ్ కాకుండా నిలువరించే గొప్ప లక్ష్యంతో ఈ బైక్‌ను మా కంపెనీ తయారు చేసింది" అని సుత్సుము ఒటాని తెలిపారు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు వేగాన్ని పుంజుకున్నాయి. పర్యావరణ పరిరక్షణకు, ఇంధన పొదుపునకు ప్రాధాన్యత ఇచ్చేవారు ఈవీ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. అయితే సర్వీసింగ్ సంబంధిత సమస్యల వల్ల ఓలా వంటి కంపెనీల ఈవీ స్కూటర్లు, బైక్స్ సేల్స్ ఇటీవలే గణనీయంగా తగ్గాయి. వినియోగదారులకు కస్టమర్ కేర్‌ను పెంచడంతో పాటు బ్యాటరీ పేలడం వంటి వాటి నుంచి అదనపు భద్రత లభిస్తే ఈవీల సేల్స్ రెక్కలు తొడగడం ఖాయం.

## ఈవీఎంలపై ఎలన్ మస్క్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..



ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగించాలని ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు ఎలన్ మస్క్ సమర్థించారు. అంతేకాదు ఓటింగ్ మెషీన్‌పై కూడా ఆందోళన కరమైన అంశాన్ని పంచుకున్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఆరోపించారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో మస్క్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారతదేశంలో కూడా ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) విషయంపై గతంలో మస్క్ అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పెన్సిల్వేనియాలో జరిగిన డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ.. ఓటింగ్ యంత్రాలు ఎన్నికలను రిగ్ చేస్తున్నాయన్నారు. డొమినియన్ ఓటింగ్ యంత్రాలపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ యంత్రాలను ఫిలడెల్ఫియా, మారికోపా కౌంటీలలో ఉపయోగిస్తున్నారని, అయితే చాలా ఇతర ప్రదేశాలలో ఉపయోగించలేదని ఆయన చెప్పారు. ఇది యాదృచ్ఛికంగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లను మాత్రమే ఉపయోగించాలని, వాటిని చేతితో లెక్కించాలని కోరారు. "నేను సాంకేతిక నిపుణుడిని. నాకు కంప్యూటర్ల గురించి బాగా తెలుసు. నేను కంప్యూటర్ ప్రోగ్రామ్‌ను విశ్వసించనను. ఎందుకంటే దానిని హ్యాక్ చేయడం చాలా సులభం. పేపర్ బ్యాలెట్ విషయంలో ఆ అవకాశం లేదు. ప్రజాస్వామ్య దేశాలలో పేపర్ బ్యాలెట్ ఆధారంగానే ఎన్నికలు నిర్వహించాలి" అని మస్క్ అభిప్రాయపడ్డారు. కాగా.. ఈ సారి ఎన్నికల్లో ఎలన్ మస్క్ రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుదారుగా నిలిచారు. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ట్రంప్ రాజకీయ కార్యాచరణ కమిటీకి 75 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చారు.

# సినిమా



## విశ్వక్సేన్‌ను నమ్మొచ్చా?



టాలీవుడ్లో ఏ బ్యాగ్రౌండ్ లేకుండా అడుగు పెట్టి హీరోగా తనకంటూ ఒక ఇమేజ్, ఫాలోయింగ్ సంపాదించుకున్న యంగ్ హీరోల్లో విశ్వక్సేన్ ఒకడు. ఈ తరం యువత ఆలోచనలకు తగ్గట్లుగా సినిమాలు చేయడమే కాదు..వాళ్లకు నచ్చేలా వేదికల మీద మాట్లాడ్డం ద్వారా తన ప్రత్యేకతను చాటుకుంటూ ఉంటాడు విశ్వక్. తన సినిమాలను అతను ప్రమోట్ చేసే తీరు కూడా భిన్నంగా ఉంటుంది. కొంచెం అతి అనిపించేలా, వివాదాస్పదం అయ్యేలా ఏదో ఒకటి మాట్లాడ్డం, ఇంకేదైనా చేయడం ద్వారా అతను తన సినిమాలను ప్రమోట్ చేస్తుంటాడు. 'అశోకవనంలో అర్జున కళ్యాణం' సినిమా టైంలో జరిగిన గొడవ గురించి తెలిసిందే. అలాగే కొన్ని సినిమాల్లో విషయం లేకున్నా వాటి గురించి అతిగా చెప్పి విమర్శలు కొని తెచ్చుకున్నాడు. 'పాగల్' అనే సినిమా గురించి చెబుతూ కరోనా టైంలో మూతబడ్డ థియేటర్లను కూడా ఈ సినిమా తెరిపిస్తుందని కామెంట్ చేశాడు విశ్వక్. తీరా చూస్తే సినిమా అంచనాలు అందుకోలేదు. సినిమాను ప్రమోట్ చేయడానికి కావాలనే కొంచెం ఎక్కువ మాట్లాడానంటూ తర్వాత కవర్ చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తన సినిమాల గురించి విశ్వక్ మరీ హైప్ ఇస్తుంటే జనాలకు అనుమానాలు కలుగుతుంటాయి. తన చివరి చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' గురించి అతను ఇచ్చినంత బిల్డప్ సినిమాలో లేకపోయింది. దీంతో తన కొత్త సినిమా 'మెకానిక్ రాకీ' గురించి ఇచ్చిన స్టేట్మెంట్ కూడా సందేహాలు రేకెత్తిస్తోంది. విడుదలకు ముందు రోజే ఈ సినిమాకు పెయిడ్ ప్రిమియర్స్ వేస్తామని.. అవి చూసిన వాళ్లు సినిమా బాలేదని అంటే తర్వాత సినిమా చూడాల్సిన అవసరం లేదని అతను వ్యాఖ్యానించాడు. ఒకసారి చూసిన వాళ్లు రెండోసారి ఈ సినిమా చూస్తారన్నాడు.

## మున్నాభాయ్-3.. ఐదు స్క్రిప్టులు



ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే బెస్ట్ ఎంటర్టైనింగ్ ఫ్రాంఛైజీ సినిమాల్లో 'మున్నాభాయ్' ఒకటి. సంజయ్ దత్ కెరీర్‌ను గొప్ప మలుపు తిప్పుతూ రాజ్ కుమార్ హిరాని రూపొందించిన 'మున్నాభాయ్' అప్పట్లో సెన్సేషనల్ హిట్ అయింది.దీన్నే తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా రీమేక్ చేస్తే అది కూడా బ్లాక్ బస్టర్ అయింది.ఆ తర్వాత హిరాని 'లగేరహో మున్నాభాయ్' తీస్తే అది కూడా ఘనవిజయం సాధించింది. ఈ రెండు చిత్రాలకు కొనసాగింపుగా 'మున్నాభాయ్-3' తీయాలని హిరాని-సంజు ఎప్పుడో అనుకున్నారు. కానీ అది ఎంతకీ పట్టాలెక్కడం లేదు. ఐతే ఎట్టకేలకు హిరాని మున్నాభాయ్-3 తీయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. తన తర్వాతి చిత్రం అదే కావచ్చని ఆయన సంకేతాలు ఇచ్చాడు. అంతే కాక 'మున్నాభాయ్-3' కోసం ఐదు వేర్వేరు స్క్రిప్టుల మీద పని చేసినట్లు హిరాని వెల్లడించడం విశేషం. 'మున్నాభాయ్ ఛలే అమెరికా' పేరుతో పార్ట్-3 తీయబోతున్నట్లు హిరాని అప్పట్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ అది కార్యరూపం దాల్చలేదు. దాంతో పాటుగా తాను మరో నాలుగు స్క్రిప్టుల మీద పని చేశానని.. అవన్నీ కూడా సగం సగమే పూర్తయ్యాయని.. ఏదీ పూర్తి రూపం సంతరించుకోలేదని హిరాని వెల్లడించాడు. ఇప్పుడు ఆ ఐదు స్క్రిప్టుల్లో ఒకటి ఎంచుకుని దాని మీద పూర్తి చేయాలని చూస్తున్నట్లు హిరాని తెలిపాడు. మున్నాభాయ్-3.. తొలి రెండు సినిమాల కంటే చాలా మెరుగ్గా ఉండాలన్నది తన లక్ష్యమని.. ఆ దిశగానే ప్రయత్నం చేస్తున్నానని హిరాని తెలిపాడు.సంజు త్వరలో తన దగ్గరికి వచ్చి స్క్రిప్టు త్వరగా పూర్తి చేయమని బ్లాక్‌మెయిల్ చేసే అవకాశాలున్నట్లు హిరాని చమత్కరించాడు.

## హీరో డైరెక్షన్.. కమెడియన్ హీరో



హీరోలు డైరెక్షన్ చేయడం కొత్తేమీ కాదు. ఎన్టీ రామారావు నుంచి విశ్వక్సేన్ వరకు తెలుగులో మెగా ఫోన్ పట్టిన హీరోలు చాలామందిని చూశాం. తమిళంలో కూడా ఇలాంటి హీరో టర్న్డ్ డైరెక్టర్లు చాలామంది ఉన్నారు.ఐతే ఇప్పుడు ఓ హీరో డైరెక్షన్ చేయబోతుండడమే ఆశ్చర్యం అంటే.. అతను ఎంచుకున్న హీరో మరింత ఆశ్చర్యం కలిగిస్తున్నాడు. మెగా ఫోన్ పట్టబోతున్న ఆ హీరో జయం రవి కాగా.. దర్శకుడిగా తన తొలి చిత్రంలో లీడ్ రోల్ చేయబోయేది కమెడియన్ యోగి బాబు అట. ఈ విషయాన్ని యోగిబాబునే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించడం విశేషం.యోగిబాబు కమెడియన్‌గా చాలా పెద్ద స్థాయికి ఎదిగాడు తమిళంలో. అతణ్ని ప్రధాన పాత్రలో పెట్టి సినిమాలు కూడా తీశారు. అందులో 'మండేలా' కల్ట్ మూవీగా నిలిచింది. అది కమర్షియల్‌గా కూడా పెద్ద సక్సెస్ అయింది. దీంతో యోగిబాబును హీరోగా పెట్టి మరి కొన్ని సినిమాలు తీశారు. ఐతే వర్ధమాన దర్శకులు యోగిబాబుతో సినిమాలు తీయాలనుకోవడంలో ఆశ్చర్యం లేదు కానీ.. జయం రవి అతణ్ని పెట్టి సినిమా డైరెక్ట్ చేయాలనుకోవడం మాత్రం ఆశ్చర్యం కలిగించే విషయమే. యోగిబాబుతో జయం రవికి మంచి స్నేహం ఉంది. తన సినిమాలు చాలా వాటిలో యోగి కమెడియన్‌గా చేశాడు. ఒకప్పటి నిర్మాత ఎడిటర్ మోహన్ తనయుడైన జయం రవి.. తన అన్న మోహన్ రాజా లాగే ముందు దర్శకుడు కావాలనే అనుకున్నాడు.

## వార్ 2 పేరు మార్పు ఛాన్స్‌లేదు!



జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ క్రేజీ కలయికలో రూపొందుతున్న వార్ 2 ఇటలీ షెడ్యూల్ పూర్తి చేసుకుని ఇండియాకు వచ్చేశాక ముంబైలో జరుగుతున్న షూటింగ్ లో తారక్ పాల్గొంటున్నాడు.దేవర ప్రమోషన్ల కోసం తీసుకున్న సుదీర్ఘమైన బ్రేక్ ఊహించిన దానికన్నా ఎక్కువగా బ్లాక్ బస్టర్ రూపంలో ఫలితాన్ని ఇచ్చింది. ఆ సంతోషాన్ని మోసుకుంటూ వార్ 2 సెట్లలో అడుగు పెట్టాడు. అయితే డబ్బింగ్ వెర్షన్ల కోసం టైటిల్ మారుస్తున్నారనే ప్రచారం ఊపందుకోవడం ఫ్యాన్స్ ని అయోమయానికి గురి చేసింది. యుద్ధభూమి పేరుని తెలుగు, తమిళ తదితర బాషల కోసం పెడుతున్నారనేది ప్రధాన సారాంశం.అయితే యూనిట్ నుంచి ఆఫ్ ది రికార్డు అందుతున్న సమాచారం మేరకు వార్ 2ని మార్చే ప్లాన్ ఏదీ టీమ్ లో లేదట. యుద్ధభూమిని కేవలం క్యాప్షన్ గా పెట్టే ఆలోచన మాత్రం ఉందని అంటున్నారు. వార్ అంత పెద్ద బ్లాక్ బస్టర్ అయ్యాక టైటిల్ మార్చే తొందరపాటు చర్య యష్ రాజ్ ఫిలింస్ చేయదనేది ఫ్యాన్స్ అభిప్రాయం. పైగా స్పై యూనివర్స్ ని విస్తరించే క్రమంలో టైగర్, పఠాన్, కబీర్, అల్ఫా పాత్రలన్నింటినీ అవెంజర్స్ తరహాలో డిజైన్ చేస్తున్నారు నిర్మాత ఆదిత్య చోప్రా. వార్ అనేది బలంగా చొచ్చుకుపోయిన బ్రాండ్. సో దానికి 2 నెంబర్ పెట్టడమే న్యాయమని ఆయన అభిప్రాయంగా చెబుతున్నారు. వచ్చే ఏడాది ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న వార్ 2 చిత్రీకరణ ఫిబ్రవరిలోగా పూర్తి చేసే ప్లాన్ లో ఉన్నాడు దర్శకుడు అయాన్ ముఖర్జీ. పోస్ట్ ప్రొడక్షన్ కోసం ఎక్కువ సమయం కేటాయించి బెస్ట్ అవుట్ పుట్ ఇచ్చేలా వర్క్ చేస్తున్నారు.

## దేవిశ్రీ ఎందుకు టార్గెట్ అయ్యాడు?



నిన్న సాయంత్రం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ లైవ్ మ్యూజికల్ కన్సర్ట్ ఘనంగా జరిగింది. వేలాదిగా తరలి వచ్చిన అభిమానులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులతో ప్రాంగణం కళకళలాడిపోయింది.దేవి మొదటిసారి భాగ్యనగరంలో చేసిన ఈవెంట్ కావడంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రమోషన్లు చేశారు. టికెట్లు భారీగా అమ్ముడుపోయాయి. స్పాన్సర్లు పెద్ద ఎత్తున ముందుకొచ్చి గ్రాండియర్ తీసుకొచ్చేందుకు దోహదపడ్డారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగింది. అయితే కొందరు హీరోల ఫ్యాన్స్ నుంచి అసంతృప్తి గళం వినిపించడం మొదలైంది. కారణం ఏంటయ్యా అంటే దేవి పాడిన పాటల్లో మహేష్ బాబువి వాడకపోవడం పట్ల అభిమానులు బహిరంగంగానే సోషల్ మీడియాలో కామెంట్స్, ట్రోల్స్ చేస్తున్నారు. మెగా పాటలే ఎక్కువగా ఉన్నాయని కనీసం 1 నేనొక్కడినేలో హూ ఆర్ యుని సైతం పాడలేదని ఆరోపిస్తూ ట్వీట్లు వేయడం మొదలుపెట్టారు. ఎంతసేపూ శంకర్ దాదా, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది, పుష్ప, రంగస్థలం అంటూ మెగా సాంగ్స్ కి ప్రాధాన్యం ఇవ్వడం తప్ప ఇంకేం చేయలేదని కామెంట్లు చేస్తున్నారు. నిజానికి దేవి కంపోజ్ చేసిన సుమారు 105 సినిమాల్లో ఇరవై ఆరు దాకా మెగా ఫ్యామిలీవే ఉండటం కాకతాళీయం.అంతమాత్రాన ఉద్దేశపూర్వకంగా చేసినట్టు కాదని దేవి ఫ్యాన్స్ అంటున్నారు. ఏది ఏమైనా ఆన్ లైన్ ఫ్యాన్ వార్స్ కొత్త పుంతలు తొక్కుతున్నాయి. మరీ ప్రైవేట్ ఈవెంట్స్ గురించి కూడా ఈ స్థాయిలో చర్చ చేసుకోవడం చూస్తే ప్రతిదీ ఎంత పర్సనల్ గా తీసుకున్నారో అర్థమవుతుంది.

## ఫ్లాప్ కన్నా వివాదాల బాధే ఎక్కువ!

స్త్రీ 2 స్థాయిలో బ్లాక్ బస్టర్ అవుతుందని ఎంతో నమ్మకం పెట్టుకున్న జిగ్రా చివరికి అత్తెసరు వసూళ్లతో సరిపెట్టుకుని బాక్సాఫీస్ ఫైనల్ రన్ కు దగ్గరలో ఉంది. నార్త్ లో ఓ మోస్తరు కలెక్షన్లు వస్తున్నప్పటికీ హిట్ అని చెప్పుకునేందుకు అవి సరిపోవడం లేదు. బోలెడు ఆశలతో తెలుగుతో సహా సౌత్ భాషల్లో డబ్బింగ్ చేస్తే కనీసం ఈవెంట్ ఖర్చులు రాలేదు. సమంతా, త్రివిక్రమ్, రానాలు అలియా భట్ కోసం అండగా నిలబడి ప్రమోషన్లో భాగమైనా లాభం లేకపోయింది. సరే ఏ ఆర్టిస్టుకైనా ఫ్లాపులు సహజం కానీ జిగ్రాకు మాత్రం కొన్ని వివాదాలు, గాయాలు కొంత కాలం వెంటాడేలా ఉన్నాయి. మొదటిది కొన్ని నెలల క్రితం వచ్చిన 'సవి'ని కాపీ కొట్టారనే కాంట్రావర్సి వాటిలో మొదటిది. కలెక్షన్ల పరంగా కూడా మాన్యుపిలేట్ చేశారనే విమర్శలు బలంగా ఉన్నాయి. జనం లేకపోయినా థియేటర్లను బ్లాక్ చేసి ట్రేడ్ తో నెంబర్లు చెప్పించారనే వార్తలు గట్టిగా తిరిగాయి. నిర్మాత కరణ్ జోహార్ వాటిని ఖండించారు. దానికి తోడు సోషల్ మీడియాలో వచ్చిన నెగటివిటీని తట్టుకోలేక దర్శకుడు వాసన్ బాలా ఏకంగా తన ట్విట్టర్ అకౌంట్ ని తాత్కాలికంగా డిలీట్ చేసుకున్నారు. ఇన్స్ టాలో యాక్టివ్ గా ఉన్నప్పటికీ ఎక్స్ ప్లాట్ ఫార్మ్ లో ఫ్యాన్స్ నుంచి ఏ రేంజులో తిట్ల దండకం వచ్చి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా ఎలా ఉన్నా అలియా భట్ కు జిగ్రా ఫలితం తీవ్రంగా నిరాశ పరిచింది. శ్రద్ధా కపూర్ లాగా సోలో బ్లాక్ బస్టర్ అందుకుందామంటే ఆ కోరిక నెరవేరలేదు.





# క్రీడలు



## ఘనంగా ఉపకార్ కప్-
## సీజన్ 2 క్రికెట్ టోర్నీ ప్రారంభం



ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార్ కప్-2024 సీజన్ 2 మెగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం అయ్యింది. ఆదివారం విశాఖలోని ఫినాకీల్ మైదానంలో ప్రతిష్టాత్మకంగా జరిగే టోర్నీని ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు ప్రారంభించారు. తొలి మ్యాచ్ కు టాస్ వేశారు. అనంతరం ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అచ్యుతరావు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను అబ్బురపరిచారు. అనంతరం డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మీడియాతో మాట్లాడుతూ %ొ% ఉపకార్ కప్- సీజన్ 1 ను విజయవంతంగా నిర్వహించామన్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయి ప్రతిభ కలిగిన ప్లేయర్స్ తో ఉపకార్ కప్- సీజన్ 2 టోర్నీ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 24 ఫ్రాంచైజీలు నుంచి 450 మంది ప్లేయర్లు పాల్గంటున్నారని, 12 రోజుల పాటు జరిగే టోర్నిలో ప్రతి మ్యాచ్ కు లైవ్ ఇస్తున్నట్టు చెప్పారు. యువకులు దేశానికి పట్టు కొమ్మలు అని వారు ఎంత ఉత్సాహంగా ఉంటే అంత సక్సస్ అవుతుందన్నారు. దేశ ప్రధాని మోడీ , రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడులు యువతకు, క్రీడలకు పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నామని నగరం అంతంటా చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు చెప్పారు. నవంబర్ లో రాష్ట్ర స్థాయి వాలీ బాలీ పోటీలు, సంక్రాంతి సందర్భంగా విశాఖ వేదికగా అల్ ఇండియా టార్గెట్ బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. యువత చెడు దారిన పడకుండా క్రీడలపై ఆసక్తి పెంచడం ద్వారా వారిలో మనోవికాసం వఅద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలకు సపోర్టు చేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ సినీ నటులు ఉపేంద్ర బాబు పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న జరిగే ప్రత్యేక కార్యక్రమంలో టోర్ని లో విజేత గా నిలిచే జట్టు కు లక్షా 20వేల రూపాయలు, రన్నర్ జట్టు కు 60వేల రూపాయలు, తఅతీయ జట్టు కు 30వేలు రూపాయలు ప్రైజ్ మనీ గా అందిస్తున్నట్టు చెప్పారు. వారిని ప్రోత్సహించే లక్ష్యంతోనే నగదు పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సుధీర్, రెహ్మాన్, నాగు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిగా టీమిండియాకు దూరం..




రంజీ ట్రోఫీ రెండో రౌండ్‌లో ఛత్తీస్‌గఢ్‌పై సౌరాష్ట్ర తరపున ఆడుతున్న ఛెతేశ్వర్ పుజారా సెంచరీ చేశాడు.ఈ సెంచరీ కోసం పుజారా 197 బంతులు ఎదుర్కొన్నాడు. ఛత్తీస్‌గఢ్ తొలి ఇన్నింగ్స్‌లో టాస్ గెలిచి 578 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం సౌరాష్ట్ర జట్టు 81 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. తర్వాత 3వ నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన పుజారా తన జట్టు తరపున సెంచరీని ఇన్నింగ్స్ ఆడాడు. రంజీ ట్రోఫీలో అతనికిది 25వ సెంచరీ. అతని ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో ఇది 66వ సెంచరీ. ఈ సెంచరీతో బ్రియాన్ లారాను వెనక్కి నెట్టిన పుజారా చరిత్ర సృష్టించాడు. లారా ఫస్ట్ క్లాస్‌లో 65 సెంచరీలు చేశాడు. ఛత్తీస్‌గఢ్‌పై సెంచరీ చేయడంతో పాటు ఫస్ట్ క్లాస్‌లో ఛెతేశ్వర్ పుజారా 21 వేల పరుగులు పూర్తి చేశాడు. ఫస్ట్ క్లాస్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-4 భారత ఆటగాళ్లలో ఇప్పుడు పుజారా చేరాడు. ఫస్ట్ క్లాస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సునీల్ గవాస్కర్ పేరుగాంచాడు. అతని పేరిట మొత్తం 25834 పరుగులు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ 25396 పరుగులతో రెండో స్థానంలో, రాహుల్ ద్రవిడ్ 23784 పరుగులతో మూడో స్థానంలో ఉన్నారు. 50 సగటుతో 21 వేలకుపైగా పరుగులు చేసిన పుజారా ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. అంతే కాదు అత్యధిక ఫస్ట్ క్లాస్ సెంచరీలు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో పుజారా మూడో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో గవాస్కర్, సచిన్ 81-81 సెంచరీలతో సంయుక్తంగా మొదటి స్థానంలో ఉన్నారు. ద్రవిడ్ 68 సెంచరీలతో రెండో స్థానంలో, పుజారా 66 సెంచరీలతో మూడో స్థానంలో ఉన్నారు.

## న్యూజిలాండ్‌పై రోహిత్ శర్మ కామెంట్స్




బెంగళూరు వేదికగా జరిగిన తొలి టెస్ట్ లో టీమిండియా 46 పరుగులకే కుప్ప కూలింది. న్యూజిలాండ్ జట్టు చేతిలో 8 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్లో టీమిండియా ఓటమి పాలు కావడంతో కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. న్యూజిలాండ్ బౌలర్లు బెంగళూరు మైదానంపై అద్భుతమైన ప్రదర్శన కొనసాగించారని పేర్కొన్నాడు.. తొలి ఇన్నింగ్స్ లో తమ జట్టుకు చెందిన బ్యాటర్లను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని పేర్కొన్నాడు. కేవలం 50 పరుగుల లోపే చాప చుట్టేస్తామని విషయాన్ని తాము ఊహించలేదని రోహిత్ వివరించాడు. " మొదటి ఇన్నింగ్స్ దారుణంగా సాగింది. న్యూజిలాండ్ బౌలర్లు మాపై పై చేయి సాధించారు. స్వదేశంలో మాకు చుక్కలు చూపించారు. రెండవ ఇన్నింగ్స్ లో మేము బ్యాట్ ద్వారా మెరుగైన ప్రదర్శన చేశాం. తొలి ఇన్నింగ్స్ గుణపాఠం నుంచి పాఠం నేర్చుకున్నాం. 350 పరుగుల తేడాలో మేమున్నాం. దాని గురించి ఆలోచించినప్పుడు అతిగా ఉంటుంది. ఈ క్రమంలోనే రెండవ ఇన్నింగ్స్ లో మా బ్యాటర్లు కసిగా ఆడారు. బంతిని బాదడమే పనిగా పెట్టుకున్నారు. మా ఆటగాళ్లు కొన్ని భాగస్వామ్యాలు నెలకొల్పారు. అయితే దాని ద్వారా మేము సంచలనం సృష్టిస్తామని అనుకున్నాం. అయితే తొలి ఇన్నింగ్స్ లో మేము విఫలమైన విషయాన్ని నేను ఒప్పుకుంటాను. అయితే ఆ తర్వాత మేము సాగించిన పోరాటం గొప్పగా ఉంది. ఆ విషయంలో మేము గర్విస్తున్నాం. సర్ఫరాజ్, పంత్ దూకుడుగా బ్యాటింగ్ చేశారు. వారు ఆడిన ఆట మాకు ఉత్సాహంగా అనిపించింది. వాళ్లు మైదానంలో సంచలన బ్యాటింగ్ చేశారు. పంత్ తన అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా రిస్కీ షాట్స్ ఆడాడు. అతడి ఆటలో అద్భుతమైన పరిణతి ఉంది.. కొన్ని బంతులను అతను డిఫెండ్ చేశాడు. మరికొన్ని బంతులను వదిలేశాడని" రోహిత్ పేర్కొన్నాడు. "పంత్ కంటే ముందు గొప్పగా చెప్పాల్సింది సర్ఫరాజ్ ఇన్నింగ్స్ గురించి. అతడు గొప్ప పరిణతి ప్రదర్శించాడు. నాలుగో టెస్ట్ మాత్రమే ఆడుతున్నప్పటికీ.. ఎంతో అపారమైన అనుభవం ఉన్న ఆటగాడిగా పరుగులు సాధించాడు. అతడు ఆడిన షాట్స్ లో క్లారిటీ కనిపించింది.. ఓవర్ కాస్ట్ కండిషన్స్ మమ్మల్ని ఇబ్బంది పెట్టినప్పటికీ.. మేము అంత త్వరగా పర్యాటక జట్టుకు లొంగిపోలేదు. న్యూజిలాండ్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. స్వదేశంలో సొంత మైదానంపై అనేక సవాళ్లు విసిరారు. మొదటి ఇన్నింగ్స్ లో వారి సవాళ్లకు మేము తలవంచాల్సి వచ్చింది. వరుసగా విజయాలు సాధిస్తున్నప్పటికీ.. అప్పుడప్పుడు ఇలాంటి ఫలితాలు ఎదురవుతూనే ఉంటాయి. మాలో ఉన్న పాజిటివిటీని మరింతగా పెంచుకుంటాం. నెగిటివ్ అంశాలను దూరం పెడతాం. ప్రస్తుతం జట్టులో ఉన్న ఆటగాళ్లకు ఇలాంటి పరిస్థితులు కొత్త కావు.

## కివీస్ అమ్మాయిలదే పొట్టి ప్రపంచ కప్




దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్ పోటీలో న్యూజిలాండ్ జట్టు అమ్మాయిలు సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. పురుషుల జట్టు అందుకోలేని ఘనతను సాధ్యం చేశారు. తమ దేశానికి మొట్టమొదటిసారిగా ఇటువంటి ప్రపంచ అందేలా చేశారు. ఒకే రోజు అటు పురుషుల జట్టు ఇండియా పై చారిత్రాత్మక టెస్ట్ విజయాన్ని సాధిస్తే.. ఇటు మహిళల జట్టు టి20 ప్రపంచ కప్ దక్కించుకొని.. కివీస్ అభిమానులకు డబుల్ ఆనందాన్ని అందించారు. ఫైనల్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 158 రన్స్ చేసింది. అమేలీయ కేర్ 38, బ్రూక్ హాలిడే 38, సుజి బెట్స్ 32 పరుగులు చేసి ఆకట్టుకున్నారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంలబా రెండు వికెట్లు దక్కించుకుంది.. ఆ తర్వాత 159 పరుగుల విజయ లక్ష్యంతో రంగంలోకి దిగిన దక్షిణాఫ్రికా జట్టు 9 వికెట్లకు 126 రన్స్ మాత్రమే చేసింది. దక్షిణాఫ్రికా జట్టులో లారా 33 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచింది. అమేలియా 3/24, రోజ్ మేరీ 3/25 ధాటికి దక్షిణాఫ్రికా జట్టు ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. అమేలియా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ పురస్కారాలను దక్కించుకుంది. ఇటువంటి ప్రపంచ కప్ లో దక్షిణాఫ్రికా ప్రారంభం నుంచి ఉత్తమ బ్యాటింగ్ ప్రదర్శన చేసింది. ఫైనల్ లోనూ చేజింగ్ ను ఘనంగా ప్రారంభించింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ వోల్వార్ట్ వరుస బౌండరీలతో న్యూజిలాండ్ బౌలర్లకు చుక్కలు చూపించింది. ఒకానొక దశలో ఆరు ఓవర్లకు వికెట్లేమీ నష్టపోకుండా 47 పరుగులు చేసింది. విజయం వైపు పరుగులు తీస్తున్న దశలో.. న్యూజిలాండ్ బౌలర్ జోనాస్ అద్భుతం చేసింది. తజ్మీన్(17) వికెట్ పడగొట్టింది. దీంతో 51 రన్స్ తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఇక అప్పటినుంచి దక్షిణాఫ్రికా పతనం మొదలైంది. అమేలియా ఒకే ఓవర్ లో వోల్వార్ట్, బాష్(9) ను అవుట్ చేయడంతో సఫారీలు ఒత్తిడిలో కూలిపోయారు. స్లో డెలివరీ లతో సఫారీ బ్యాటర్ లను న్యూజిలాండ్ బౌలర్లో బోల్తా కొట్టించారు. వరుస బంతుల్లో మరిజేన్(8) ను కార్సన్, డిక్లెర్క్(6) ను రోజ్ మేరీ అవుట్ చేయడంతో దక్షిణాఫ్రికా చేతులెత్తేసింది. ఆ తదుపరి లాంచనాన్ని పూర్తి చేయడానికి ఆ న్యూజిలాండ్ జట్టుకు ఎంతో సమయం పట్టలేదు. మొత్తంగా దక్షిణాఫ్రికా జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లకు 126 పరుగులు మాత్రమే చేయగలిగింది. న్యూజిలాండ్ చేతిలో ఓడిపోవడంతో దక్షిణాఫ్రికా అమ్మాయిలు మైదానంలోనే కన్నీటి పర్యంతమయ్యారు.

## న్యూజిలాండ్‌తో పరాజయం..

తొలి టెస్టులో 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ చేతిలో టీమిండియా ఓడిపోయిన నేపథ్యంలో.. క్రికెట్ సర్కిల్లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ లో టీమిండియా పై ఎలాంటి ప్రభావం చూపిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. 2023 -25 సీజన్ కు సంబంధించిన పాయింట్ల పట్టికలో భారత జట్టు స్థానం విషయంలో ఎటువంటి మార్పు జరగలేదు. పాయింట్లు పట్టికలో ఇప్పటికీ టీమిండియా మొదటి స్థానంలో కొనసాగుతోంది. అయితే విన్నింగ్ పర్సంటేజ్ లో మాత్రం తగ్గుదల కనిపించింది. దీంతో రాబోయే మ్యాచ్ లు భారత జట్టుకు అత్యంత ముఖ్యంగా మారాయి. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం భారత్ టాప్ కేటగిరీలో కొనసాగుతోంది. ఇప్పటివరకు భారత్ 12 టెస్టులు ఆడగా.. 8 విజయాలు సాధించింది. మూడు మ్యాచ్లలో ఓడిపోయింది. ఒక మ్యాచ్ ను డ్రా గా ముగించింది. ప్రస్తుతం టీమిండియా ఖాతాలో 98 పాయింట్లు ఉన్నాయి. ఇక విన్నింగ్ పర్సంటేజ్ 74.24 నుంచి 68.06 కి పడిపోయింది. టీమిండియా తర్వాత ఆస్ట్రేలియా 62.5, శ్రీలంక 55.56 శాతాలతో తర్వాత ఇస్తానని కొనసాగుతున్నాయి. భారత జట్టుపై బెంగళూరులో సాధించిన విజయం నేపథ్యంలో న్యూజిలాండ్ ఆరవ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం న్యూజిలాండ్ జట్టు 44.40 విన్నింగ్ పర్సంటేజ్ కొనసాగిస్తోంది.

ఇప్పటికే రెండుసార్లు భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్స్ చేరుకుంది. మూడోసారి కూడా భారత్ డబ్ల్యూ టీ సీ ఫైనల్స్ వెళ్లాలంటే.. ఇకపై వచ్చే అన్ని మ్యాచ్లలో విజయం సాధించాలి. పాయింట్లు పట్టకలో భారత్ అగ్రస్థానంలో ఉన్నప్పటికీ.. న్యూజిలాండ్ జట్టుతో ఓటమి వల్ల.. తదుపరి మ్యాచ్ లు భారత జట్టుకు అత్యంత కీలకంగా పరిణమించాయి. భారత్ ఇంకా 7 టెస్టులు ఆడాల్సి ఉంది. న్యూజిలాండ్ జట్టుతో రెండు, ఆస్ట్రేలియాతో ఐదు ఆడాల్సి ఉంది. ఈ ఏడు టెస్టులలో భారత్ కనీసం నాలుగు మ్యాచ్ లలో తప్పనిసరిగా విజయాలు సాధించాలి. అలా గెలిస్తేనే టాప్ -2 స్థానంలో ఉంటుంది. 67.54 పర్సంటేజ్ తో ఫైనల్ వెళ్తుంది. ఇక దక్షిణాఫ్రికా జట్టు 38.89% విజయాలతో ఆరో స్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా వరుసగా 6 టెస్ట్ మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. వేల అన్ని గెలిస్తే ఆ జట్టు విజయాల శాతం 69.44 శాతానికి చేరుకుంటుంది. అదే అది అంత సులువు కాదు.. ఇక ఆస్ట్రేలియా జట్టు భారత జట్టు పై నాలుగు టెస్టులు గెలిచి.. వేరే సిరీస్ వల్ల రెండు డ్రాలు, ఒక మ్యాచ్లో ఓటమిపాలైతే 64.04 విన్నింగ్ పర్సంటేజ్ తో ఆస్ట్రేలియా పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉంటుంది.

## సర్ఫరాజ్ ఎంట్రీ..
## టీమిండియాలో అతని కథ ముగిసినట్లేనా?




టీమిండియా స్టార్ ప్లేయర్ కేఎల్ రాహుల్ మరోసారి అభిమానులను నిరాశపరిచాడు. బెంగళూరులో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో రాహుల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 12 పరుగులు మాత్రమే చేశాడు.టీమిండియా జట్టు స్కోరు 408/4 ఉన్నప్పుడు, సర్ఫరాజ్ ఖాన్ 150 పరుగులు చేసి అద్భుతంగా ఆడాడు. అతని తర్వాత బ్యాటింగ్ చేసిన రాహుల్ మాత్రం 12 పరుగులకే అవుట్ అయ్యాడు. సర్ఫరాజ్ అంత బాగా ఆడిన తర్వాత, రాహుల్ కూడా అదే తరహాలో ఆడి జట్టుకు గెలుపు తీసుకువస్తాడని అభిమానులు అనుకున్నారు. కానీ రాహుల్ మాత్రం నిరాశపరిచాడు. రాహుల్ ఇలా వరుసగా విఫలం అవుతున్నందున, అతనిని జట్టు నుండి తీసివేయాలని అభిమానులు కోరుతున్నారు. ఇక శుభ్‌మన్ గిల్ కూడా జట్టులోకి వస్తున్నాడు కాబట్టి, రాహుల్ స్థానంలో సర్ఫరాజ్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానులు కోరుతున్నారు.

సర్ఫరాజ్ ఖాన్ ఓ యువ క్రికెటర్. ప్రస్తుతం తన కెరీర్‌లో ఒక కీలకమైన దశలో ఉన్నాడు. తనకు లభించిన అతి కొద్ది అవకాశాలలో అద్భుతంగా ఆడాడు. అయినప్పటికీ, భారత జట్టులో స్థిరంగా ఆడే అవకాశం మాత్రం దక్కడం లేదు.సర్ఫరాజ్ ఇప్పటివరకు కేవలం 4 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. కానీ ఈ కొద్ది మ్యాచ్‌లలోనే 350 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అంటే, అతను ప్రతి ఇన్నింగ్స్‌కు సగటున 58 పరుగులు చేస్తున్నాడు. అంతేకాకుండా ఒక శతకం, మూడు అర్ధశతకాలు కూడా ఉన్నాయి. ఇంత బాగా ఆడుతున్నా, సర్ఫరాజ్‌కు జట్టులో స్థిరమైన స్థానం దక్కకపోవడంపై అతను చాలా బాధపడుతున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఖాన్ తన కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, మొదటి ఇన్నింగ్స్‌లో డక్ ఔట్ అయినప్పటికీ, రెండవ ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడాడు. సర్ఫరాజ్ తనదైన ఆట శైలితో న్యూజిలాండ్ బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. అతను కొన్ని అద్భుతమైన షాట్లు ఆడాడు. సర్ఫరాజ్, విరాట్ కోహ్లి, రిషభ్ పంత్‌తో కలిసి రెండు ముఖ్యమైన పార్ట్‌నర్‌షిప్స్ ఏర్పాటు చేశాడు. ఈ పార్ట్‌నర్‌షిప్స్ మ్యాచ్‌లోని పరిస్థితులను భారతదేశం మార్చడానికి సహాయపడ్డాయి. యువ ప్లేయర్ని తీసుకుంటే కేఎల్ రాహుల్ కెరీర్ ముగిసినట్లే అవుతుంది.

# పోలీస్ అమరవీరుల త్యాగఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి,సౌభ్రాతృత్వం..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐ.ఏ.ఎస్.**

**పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయాలు కొనసాగిద్దాం.**

**పోలీస్ లు లేని సమాజాన్ని ఊహించలేము**

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ ఐ.పి.ఎస్.**

**పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ పోలీస్ సిబ్బంది పరామర్శ.**









ప్రజాబలం దినపత్రిక మెదక్ జిల్లా ప్రతినిధి 21.10.2024:అమరుల త్యాగాలు,ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని,ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో కలసి నివాళు లర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ సిబ్బంది

ప్రజల రక్షణ, ధన, మాన ప్రాణాల గురించి అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసులు,

అమరులైన పోలీస్ కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ఎప్పుడూ అండగా ఉంటుంది.

జిల్లా కలెక్టర్ శ్రీ.రాహుల్ రాజ్ ఐ.ఏ.ఎస్

జిల్లా కలెక్టర్ .రాహుల్ రాజ్ ఐ.ఏ.ఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోలీస్ గౌరవ వందనం స్వీకరించి అనంతరం జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ .మహేందర్ , మెదక్ డి.ఎస్.పి .ప్రసన్న కుమార్ గారు,తూప్రాన్ డి.ఎస్.పి .వెంకట్ రెడ్డి , సైబర్ క్రైమ్ డి.ఎస్.పి శ్రీ.సుభాష్ చంద్రబోస్ , సాయుధ దళ డిఎస్పీ .రంగ నాయక్ ,ఆర్.ఐ .శైలెందర్ , ,జిల్లా సి.ఐ లు ఎస్.ఐ లు,ఆర్.ఎస్.ఐ లు అధికారులు సిబ్బంది కలిసి పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ఎస్ఐ మహిపాల్ గారి ఆధ్వర్యంలో స్మృతి పెరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమానికి హాజరైన త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థుతులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించిన కలెక్టర్,ఎస్పి.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పోలీసులు ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తూ వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, శాంతిభద్రతలను ప్రజలకు సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగడానికి శాంతిభద్రతలు చాలా ముఖ్యమని శాంతిభద్రతల విషయంలో 24 గంటలు విధులు నిర్వహిస్తూ వారి జీవితాలను ప్రజలకు అంకితం చేస్తున్నారని పోలీసు పాత్ర సమాజానికి చాలా ముఖ్యమని ప్రతి క్షణం ప్రజల అవసరాల గురించి నిరంతరం పనిచేస్తున్నారని, ప్రజలకు ప్రజల ధన మాన రక్షణ గురించి నిరంతరం పని చేస్తున్న పోలీసులను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, పోలీసుల క్రమశిక్షణ భారతదేశ రక్షణ ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో ఎనలేని కృషి చేస్తున్నారని మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తరపున ఎప్పుడు అండగా నిలుస్తామని తెలిపారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని,ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 21 నుంచి 31 వరకు జాతీయ ఐక్యత కోసం ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల దినోత్సవం 21 అక్టోబర్ 1959 లో యస్ఐ కరీంసింగ్ మరియు 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారి పై దాడి చేసి 10 మందిని హతమార్చినారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్-21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుండి ప్రారంభమై పోలీస్ ఫ్లాగ్ డే గా నిర్వహించడం జరుగుతుంది పోలీసు అమరవీరుల ఫ్లాగ్ డే దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అమరులైన పోలీసుల జీవితాలనే మనం మార్గదర్శకంగా, ఆదర్శంగా మలుచుకుంటు ప్రజాసేవకు, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరంకితం కావడం. ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు గోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడవలసి రావడంతో పోలీసు ఉద్యోగం కత్తి మీద సాములాగ ఎంతో ప్రమాదకరంగా పరిణమించింది. ఈ దశలో త్యాగాలకు భయపడకుండా వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని సాధించాలి. పోలీసులు త్యాగం చేయని రోజు అంటు ఉండదు. సెలవులు, పండుగ దినాలు, అధిక గంటలు పని చేయవలసి రావడం, అవిశ్రాంతంగా పని చేయడం వంటివి కూడా త్యాగాలే అని సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహార కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.

దేశవ్యాప్తంగా ఈసంవత్సరంలో తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల్లో 214 మంది పోలీసులు అమరులయ్యారనీ,

వారి త్యాగాలను స్మరించుకుంటూ వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను సర్వస్వం లభింపచేయడం,అయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ,2%ని% రన్,ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని,పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు అర్పించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.అలాగే పోలీస్ అమరవీరుల దినోత్సవం 21 అక్టోబర్ 1959 లో యస్ఐ కరీంసింగ్ మరియు 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారి పై దాడి చేసి 10 మందిని హతమార్చినారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్-21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుండి ప్రారంభమై పోలీస్ ఫ్లాగ్ డే గా నిర్వహించడం జరుగుతుంది పోలీసు అమరవీరుల ఫ్లాగ్ డే దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అమరులైన పోలీసుల జీవితాలనే మనం మార్గదర్శకంగా, ఆదర్శంగా మలుచుకుంటు ప్రజాసేవకు, ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణకు పునరంకితం కావడం. ఉగ్రవాదం, తీవ్రవాదం, మతతత్వం వంటి విచ్ఛిన్నకర శక్తులతో నేరాలకు గోరాలకు పాల్పడే అసాంఘిక శక్తులతో అనుక్షణం పోరాడవలసి రావడంతో పోలీసు ఉద్యోగం కత్తి మీద సాములాగ ఎంతో ప్రమాదకరంగా పరిణమించింది. ఈ దశలో త్యాగాలకు భయపడకుండా వెనుకడుగు వేయకుండా రెట్టించిన సమరోత్సాహంతో అసాంఘిక శక్తులతో పోరాడి విజయాన్ని సాధించాలని పోలీసులు త్యాగం చేయని రోజు అంటు ఉండదు. సెలవులు, పండుగ దినాలు, అధిక గంటలు పని చేయవలసి రావడం, అవిశ్రాంతంగా పని చేయడం వంటివి కూడా త్యాగాలే అని కొనియాడారు.

గతములో మెదక్ జిల్లా పరిధిలో విధి నిర్వహణలో వీరమరణం పొందిన త్యాగమూర్తులు

1. ఏ బాలసుబ్రమణ్యం డిఎస్పి తూప్రాన్ డివిజన్ మెదక్ జిల్లా,
2.వై వెంకట్ స్వామి సిఐ తూప్రాన్ మెదక్ జిల్లా
3. బి.దామోదర్ రెడ్డి ఎస్సై కౌడిపల్లి,
4.ఎం రాములు ఏ ఆర్ హెచ్ సి 188 డి ఏ ఆర్ మెదక్ జిల్లా5. ఆబిద్ హుస్సేన్ పీసీ 330 పాపన్నపేట్ పిఎస్,
6.డి రామ్ చందర్ పిసి 1185 పాపన్నపేట్ పిఎస్,
7.రఘునందన్ హెచ్ సి 446 పాపన్నపేట్ పిఎస్,
8.మల్లేశం పిసి 43 కౌడిపల్లి పిఎస్,
9.ఎన్ లక్ష్మణ్ నాయక్ పిసి 807 శివంపేట పిఎస్,
10.ఈ శ్రీనివాసరావు పిసి 1374 శివంపేట పిఎస్,
11.ఎండి సుజాయత్ అలీ పిసి 1261 శివంపేట పిఎస్,
12.పెంటయ్య హెచ్ సి 943 తూప్రాన్,
13.టి.నరసింహులు పిసి 1193 పాపన్నపేట్ పిఎస్,
14.నీరుడి ప్రసాద్ పిసి 117 పాపన్నపేట పి.ఎస్

వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు అందించే నిజమైన నివాళి. పోలీసులు చేస్తున్న అత్యున్నత త్యాగాలను సమాజం గుర్తుంచుకొనే విధంగా బ్యానర్లు. మరియు డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ నందు, పోలీసు స్టేషన్ లలో ఓపెన్ హౌజ్ కార్యక్రమము, వ్యాసరచన పోటీలు, రక్త దాన శిబిరాలు, కొవ్వొత్తి ర్యాలీలు, తదితర కార్యక్రమాలు ఈ నెల 31 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా ఎస్.పి గారు, కలెక్టర్ కలసి అమరుల కుటుంబ సభ్యులను పేరు పేరునా పరామర్శించచి చిరు కానుకలు అందజేసి ప్రభుత్వం తరఫున వస్తున్న సంక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో కలసి అల్పాహారం చేయడం జరిగింది. అమర పోలీస్ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు

ఈ సందర్భంగా విధినిర్వహణలో మరణించి అమరులైన 214 మంది అధికారుల సిబ్బంది పేర్లు జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ మహేందర్ చదివి వినిపించారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి...



**ప్రజాబలం దినపత్రికపాపన్నపేట్, మెదక్21.10.2024**పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ స్టేషన్లో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్ స్టేషన్ ను మావోయిస్టులు పేల్చివేయడం చాలా బాధాకరమన్నారు.విధులు నిర్వహిస్తూ వివిధ ఘటనల్లో అమరులైన పోలీసులను ఎప్పటికీ మరువబోమన్నారు.పోలీసులు పగలు రాత్రి తేడా లేకుండా శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కానిస్టేబుళ్లు బస్వరాజు, ప్రవీణ్, నర్సింలు, కృష్ణ, వెంకటేశ్, చింటూబాయి, తదితరులున్నారు.

# చియాంగ్ గయే చేయన్ లాగే మూసి ప్రక్షాళన

సియోల్ చియోంగ్ గయే చేయన్ పునరుజ్జీవ పనులు 2003 అక్టోబర్ 1 న రెస్టోరేషన్ పని ప్రారంభించారు. 2005 అక్టోబర్ 1 న పూర్తి చేశారు. అంతకు ముందు వరకు వీధి వ్యాపారులు,. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనేవారు అభ్యన్తరం తెలిపారు ప్రభుత్వము వారిని ఒప్పించడం తో ఈ రివర్ కెనాల్ ఒక ప్రపంచ అద్భుత పునరుజ్జీవన ప్రాజెక్ట్ గా మారి వ్యాపార సామ్రాజ్యాలు భారీ కట్టడాలు వచ్చాయి ప్రజలు ఇక్కడ కి వచ్చి ఆహ్లాద వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తారు. ఇక్కడ లాగానే మూసి ని పునరాజ్జీవనం చేస్తాం ప్రజలను ఒప్పించి ప్రాజెక్ట్ చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

## ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

**ప్రజాబలం దినపత్రిక మెదక్ జిల్లా నియోజకవర్గం**



21.10.2024: మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.

సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి..డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు జిల్లాలో గ్రామస్థాయి పర్యటన..

### ఉద్యోగి జీవితానికి ఎంతో ఉపయోగపడుతుంది

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాబలం దినపత్రిక మెదక్ జిల్లా ప్రతినిధి 21.10.2024:** జిల్లాలో 08 రోజుల పర్యటకు విచ్చేసిన ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందంతో సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు మొదటి ఐదు రోజులు గ్రామస్థాయి పర్యటన చివరి మూడు రోజులు అర్బన్ ఏరియాలలో 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు పర్యటిస్తారన్నారు మెదక్ జిల్లాలోని మనోరాబాద్ మండలంలో కుచ్చారం, తూప్రాన్ మండలంలో మల్కాపూర్ గ్రామం, నర్సాపూర్ పరిధిలో అవెంచ గ్రామం, రామాయంపేట పరిధిలో డి ధర్మారం గ్రామాల్లో పర్యటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అవగాహన పెంపొందించుకోవడం గురించి జిల్లాకు రావడం జరిగిందని చెప్పారు.



జిల్లాలో పాలన ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ

మెదక్ జిల్లాలో 21 మండలాలు కలవని

నాలుగు మున్సిపాలిటీలు కలవని, విద్య వైద్యం, వ్యవసాయం, గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్, జిల్లా సంక్షేమ శాఖ ఈ శాఖల ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా

ఆరు గ్యారెంటీల పథకాలు క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయని ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, చెప్పారు జిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందని చూడ చక్కని ప్రదేశాలు జిల్లాలో కలవని, 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న చర్చి మెదక్ ఖిలా, పోచారం అవయారణ్యం జింకల పునరుత్పత్తి కేంద్రం

చర్చి , ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి దేవాలయం భక్తులు పర్యాటకులు తాకిడితో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోందన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా రుణమాఫీ రైతులకు ఎంతో భరోసానిచ్చిందని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు తో పాటు ,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు పని దినాలు

కల్పించి కూలీలకు వేతనం అందిస్తున్నామన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా ప్రతి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ ఉంటారని గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాల అమలు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం ద్వారా జిల్లాలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలు జీవనం గడుపుతున్నారు అని వివరించారు

జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలకు, చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందించడం జరుగుతుందని వివరించారు.

జిల్లాలో క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి ప్రజల జీవన స్థితిగతులు, ఆర్థిక అంశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా సంతోషమని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి మారుమూల జిల్లాకు పర్యటనకు విచ్చేసినందుకు ఆయన అధికారులను అభినందించారు. ఈ ప్రాంతం విభిన్న వర్గాల ప్రజలతో మమేకమై ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రీజినల్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ శంకర్ ,జడ్పీ సీఈఓ ఎల్లయ్య జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ట్రైనింగ్ కొరకు వచ్చిన 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలి..

### ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

### ప్రజావాణిలో 79 దరఖాస్తులు స్వీకరణ

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### ప్రజా బలం దినపత్రిక మెదక్ జిల్లా నియోజకవర్గం



21.10.2024: ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 79 దరఖాస్తులు స్వీకరించారు.

భూ సమస్యలు -38, పింఛన్లు -02, ఎంప్లాయిమెంట్ -05, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు-11, రుణమాఫీ-02 ఇతర సమస్యలు- 21 దరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదు లను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి పిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

### జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియజిల్లా లా అధికారి చంద్రావతి

ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 20:సోమవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (55) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ, జిల్లా లా అధికారి చంద్రావతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## జిల్లాలో పగడ్బందీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ..

### ఈరోజు వరకు 235 కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



ప్రజా బలం దినపత్రిక మెదక్ జిల్లా ప్రతినిధి21.10.2024: జిల్లాలో వానాకాలం 2024-25 ధాన్యం కొనుగోలు కోసం 497 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు

సోమవారం సమీకృత కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ నుంచి మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు-89 మరియు దొడ్డు ధాన్యం 408 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలపడం జరిగిందని చెప్పారు.

ఈరోజు నాటికి 235 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం కూడా జరిగింది. ఈ సారి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించటానికి జిల్లాలో మిల్లులు తక్కువగా ఉన్నందున మరియు గత సీజన్లలో తీసుకున్న ధాన్యం సరిఅయిన సమయంలో బియ్యం అప్పగింత పూర్తి చేయలేక పోయిన మిల్లులకు ధాన్యం కేటాయింపు జరపటం లేదు కాబట్టి జిల్లాలో ధాన్యం నిల్వ చేయటానికి గోదాముల అవసరం ఏర్పడింది. గౌరవ కమిషనర్ సివిల్ సప్లయిస్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు జిల్లాలో ధాన్యం నిల్వ చేయుటకు ఖాళీ ఉన్న గోదాముల ఎంపిక చేయనున్నాము. ఈ గోదాములలో ధాన్యం నిల్వ పూర్తిగా పౌర సరఫరాల సిబ్బంది చే నిర్వహించే అవకాశం ఉన్నందున ధాన్యం నాణ్యతా ప్రమాణాల ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. నాణ్యతా లేని ధాన్యం కొనుగోలు చేసి అటు రైతులను మరియు ఇటు అధికార యంత్రాంగాన్ని ఇబ్బంది పెట్టకూడదని ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. ఒకవేళ ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు భావిస్తే అట్టి ధాన్యం లారీలను తిరిగి కొనుగోలు కేంద్రాలకు తిప్పి పంపటం జరుగుతుందని వివరించారు.

కొనుగోలు కేంద్రాల సిబ్బంది తప్పనిసరిగా శుభ్రపరిచిన మరియు నాణ్యతా ప్రమాణాల ధాన్యం కొనుగోలు చేయాలి. ఒకవేళ తిప్పి పంపే అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు చేస్తే అట్టి ధాన్యం లారీల రవాణా చార్జీలను కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ నుండి రికవరీ చేయటమే కాకుండా అట్టి సిబ్బంది పై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, చెప్పారు. సిబ్బంది ఎప్పటికప్పుడు అధికారులు తెలియజేసే సూచనలు, ఆదేశాలు తప్పకుండా పాటించాలని అన్నారు.

ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ధాన్యం మాత్రమే కాంటా వేస్తామని ధాన్యం శుభ్రపరచాలని రైతులకు ముందే తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

### అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

### పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం శ్రీనివాస్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 : పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ రామగుండం కమిషనరేట్ రామగుండం కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ ఐజీ.ఎం.శ్రీనివాస్ మంచిర్యాల కలెక్టర్ దీపక్,పెద్దపల్లి డీసీపీ చేతన,ఐపిఎస్, పోలిస్ గౌరవందనం తీసుకుని,వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారులు 214 మంది పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛము ఉంచి సీపీ, మంచిర్యాల కలెక్టర్, పెద్దపల్లి డీసీపీ పోలీస్,ఇతర అధికారులు మరియు సిబ్బంది నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించుకోవడం వెనుక సైనికుల వీరోచిత పోరాటం మహోన్నత చరిత్ర దాగుంది.1959 అక్టోబరు 21న భారత్-చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూభాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించాయి.ఆ సమయంలో డీఎస్పీ కరమ్ సింగ్ ఆధ్వర్యంలో విపరీతమైన చలిలో 10 మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు.అక్సాయ్ చిన్ ప్రాంతం లోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో పది మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అమరులయ్యారు.భారత దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి,దేశం కోసం ప్రాణాలు వదిలిన తొలి సందర్భమది.ఇందుకు గాను అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశ మయ్యారు. అక్టోబరు 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని తీర్మానించారు.

వీరుల రక్తం పారిన ఆ ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి ఏటా అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారు.అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అక్టోబరు 21ని పోలీసు అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటు అమర పోలీసుల వీరల త్యాగాన్ని స్మరించుకొని వారి కుటుంబాలకు సానుభూతిని,సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళు లర్పిస్తున్నారు.పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అని వ్యవస్థ సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర.

మావోయిస్టులతో, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరం. శాంతిభద్రతల పరిరక్షణలో సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను పణంగా పెట్టారు.పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని,ప్రజల,దేశ రక్షణలో ప్రాణం క%శీ%టే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.వారి త్యాగాలను స్మరించుకునేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నాం.శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తాం. పది రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతాం అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం .త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాద్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తాం అని అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం అని ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చు. సంస్మరణ దినోత్సవం రోజున పోలీస్ అమరవీరుల పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్,జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి,ఏసీపీ ఏఆర్ ప్రతాప్, సుందర్ రావు, సీఐ లు,ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, రిజర్వడ్ ఇన్స్పెక్టర్స్, రామగుండము పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అద్యక్షులు బోర్లకుంట పోచలింగం,ఎఐ అశోక్ కుమార్,ఎఆర్, సివిల్,వివిధ వింగ్స్,సీపీఓ సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు..

## రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది
## రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు
## జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి



ప్రజా బలం దినపత్రిక మెదక్ జిల్లా నియోజకవర్గం 21.10.2024:ఈ ఖరీఫ్‌కు రైతు భరోసా లేనట్టే.. రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం.. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి పార్టీ వర్కింగ్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ గారి పిలుపు మేరకు రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఆదివారం మెదక్ జిల్లా కేంద్రం రాందాస్ చౌరస్తాలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బిఅర్ ఎస్ శ్రేణుల ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ వాన కాలం పంటకి రైతు భరోసా కింద ఎకరానికి 7500 తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో రైతులు పక్ష నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఎన్నికలలోఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా మోసం చేస్తోందన్నారు. ఎకరానికి 7, 500 రైతులకు పెట్టుబడి సాయంకింద ఇవ్వకుండా రైతులకు కన్నీళ్లు పెట్టిస్తున్నారని పేర్కొన్నరు.అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ గారి మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అని అన్నారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు.పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశారు.

కాంగ్రెస్ పార్టీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు.రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే.ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి. జగపతి, తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్ కె శ్రీనివాస్, విశ్వం, సుంకయ్య,మాజీ కౌన్సిలర్లు చంద్రకళ, సలాం, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి,కిష్టయ్య, లక్ష్మి నారాయణ,కిషన్,గౌస్, శ్రీకాంత్,రవి, పాపయ్య, మోహన్,జగదీష్, కృష్ణ, అమీర్, నరేందర్ రెడ్డి, ఇస్మాయిల్,ఫాజిల్,సంజీవ రెడ్డి, సాప. సాయిలు, ప్రభు, లింగం,మధు, పవన్, రాములు, రంజిత్,కిరణ్, భువన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నమోదులు సవ్యంగా జరగాలి కలెక్టర్

## పొరపాట్లుకు తావులేకుండా ప్రజల ఆరోగ్య సమగ్ర సమాచారం నమోదు చేయాలి
## సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఆశా కార్యకర్తల దినచర్య పుస్తకాన్ని ఆవిష్కరించినా..
## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాబలం దినపత్రిక మెదక్ జిల్లా ప్రతినిధి 21.102024: పొరపాట్లుకు తావులేకుండా ప్రజల సమగ్ర ఆరోగ్య సమాచారం నమోదు



చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన ఆశా కార్యకర్తల దిన చర్యల రికార్డు పుష్కకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్తకు ఈ రికార్డ్ అందిస్తామని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నమోదులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఎలాంటి తప్పులకు తావు లేకుండా వ్యక్తుల సమగ్ర సమాచారం నమోదు చేయాలని సూచించారు. ఈ పుస్తకంలో ఆశా కార్యకర్తలకు ప్రతిరోజు చేసే పనులను సులభతరం చేస్తుందని, సమగ్రమైన మార్గదర్శకాలను అందిస్తుందని అన్నారు. ఈ పుస్తకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవల పరిపాలన మరింత సమర్థవంతంగా నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు.ఆశా కార్యకర్తలు రోజువారి నమోదులు చేయాలని సూచించారు.

వైద్యాధికారులు నమోదులు తనిఖీ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రతి వ్యక్తి యొక్క ఆరోగ్య కార్యక్రమాల వివరాలు నమోదు చేయడం వల్ల వైద్య సేవలు సులభంగా అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ప్రధములుగా ఉంటూ సమగ్ర ఆరోగ్య సమాచారాన్ని సేకరిస్తూ గర్భిణీ స్త్రీల సంరక్షణ బాలింతల సంరక్షణ శిశువులు మరియు పిల్లల వ్యాధి నిరోధిక టీకాలు మరియు అంటువ్యాధుల అరికట్టుట వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారుతద్వారా ఎప్పటికప్పుడు నాణ్యమైన సేవల అందించడానికి రికార్డు ఉపయోగపడు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ నవీన్ కుమార్ ఏవో, తూప్రాన్ డిప్యూటీ డిఎంహెచ్వో జ్ఞానేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రూప్ -1 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా

ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 20:గ్రూప్ -1 పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా అన్నారు. సోమవారం నుండి ప్రారంభమైన గ్రూప్ -1 పరీక్షల నిర్వహణలో భాగంగా కూకట్ పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజి, బాచుపల్లిలోని విఎన్ఆర్ ఇంజనీరింగ్, చింతల్ లోని రెయిన్ బో డిగ్రీ కాలేజీ, దూలపల్లి సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కాలేజీలలో ఏర్పాట్లను తనిఖీ చేసి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా అన్ని చర్యలు పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తెలిపారు. ప్రతి పరిక్షా కేంద్రం వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసు శాఖవారు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసారన్నారు. పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తూ పరీక్షా కేంద్రాలలో తిరిగి పరీక్ష గదులను, సిసి కెమెరాల డిజిటల్ వాచ్ ల ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులైన దివ్యాంగులకు వీల్ చైర్లు ఏర్పాటు చేసామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ షాపులను మూసి ఉంచారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు కేటాయించిన సిబ్బంది ఫోన్లను కూడా పరీక్ష గదులలోనికి అనుమంతించకూడదని స్పష్టం చేసారు. తనిఖీలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో 17,762 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 1.30 గంటల లోపే అభ్యర్థులను అనుమతిస్తారని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాయంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. పరక్ష వ్రాసే అభ్యర్థులకు అదనపు కలెక్టరు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ..

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



ప్రజాబలం దినపత్రిక మెదక్ జిల్లా నియోజకవర్గం 21.10.2024: యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

ఎమ్మెల్సీ స్థానాల ఓటరు విచారణ , ఓటర్ జాబితా రూపకల్పన పై జిల్లా కలెక్టర్ కు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించిన సీఈఓ

జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.

సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడారు

మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా పట్టభద్రుల 7 వేల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని ,వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.

పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు.

ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు లిఅర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు

ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు.

# అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.

## అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి
## అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తాం.
## ....జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
## ...జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ .



సంగారెడ్డి అక్టోబర్ 21 ప్రజ బలం ప్రతినిధి: పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో స్మృతి పరేడ్ పోలీస్ సిబ్బంది, ప్రజల ధన, మాన ప్రాణ రక్షణకై అహర్నిశలు కృషి చేసిన త్యాగం మరువలేనిది.అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సి.ఆర్.పి.యఫ్ ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన వారి పై దొంగ దాడి చేసి 10 మందిని హతమార్చిందన్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నం అన్నారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేది, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగింది. జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలలో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారు. ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే మనం ఈ రోజు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో (214) మంది వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు ఒక్కరున్నారని అన్నారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన నలుగురు వీర జవాన్లు వివిధ సంఘటనలలో నక్సల్స్ మరియు సంఘవిద్రోహ శక్తుల



దుశ్చర్యలకు బలి అయ్యారన్నారు. ఇందులో సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన జంగయ్య , సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎల్లయ్య, జిన్నారం పోలీస్ స్టేషన్ కు చెందిన సత్యనారాయణ, కంగ్టి పోలీస్ స్టేషన్ కు చెందిన సురేష్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించి వీరమరణం పొందారని, వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ భగవంతున్ని ప్రార్ధిస్తున్నానన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి: మాట్లాడుతూ.. పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే నేడు మనందరం సుఖ:సంతోషాలతో ఉండగలుగుతున్నాం అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గడిచిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడంలో పోలీసుల పాత్ర కీలకం అన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ ముందంజలో ఉందని, పోలీసుల సేవలను కొనియాడారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ అమరుల కుటుంబాలను ఉద్యేశించి మాట్లాడుతూ.. వారి కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను చేకూరేలా, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. అనంతరం పోలీస్ అమరుల కుటుంబసభ్యులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ "జాతీయ ఐక్యత దినోత్సవం" వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ. ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి. సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఎఆర్.డియస్పి. నరేందర్, యస్.బి. ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్, పరేడ్ కమాండర్ డానియెల్. మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై నివాళ్ళులు అర్పించడం జరిగింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com